

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 223 | బుధవారం 29 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05


## డిజిటల్ అరెస్టు మోసాలకు కేంద్రం చెక్?

- ఇకపై వాట్సాప్‌లో సిమ్ బైండింగ్, లోగో డిటెక్షన్ ఫీచర్లు!
- డిజిటల్ అరెస్టు మోసాలపై కేంద్రం ఉక్కుపాదం
- 9400 వాట్సాప్ ఖాతాలపై బ్యాన్
- సుప్రీంకోర్టుకు సమగ్ర నివేదిక

2లో



## మతం మారితే ఎస్సీ హోదా పోతుంది

- పాస్టర్ కుల ధ్రువపత్రాన్ని రద్దు చేయండి: హైకోర్టు ఆదేశం
- పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ రామిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందించిన హైకోర్టు
- కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించిన ధర్మాసనం
- విచారణ జూన్ 18కి వాయిదా




**విశాఖపట్నం**

పాస్టర్ చింతాడ ఆనంద్ మోసపూరితంగా పొందిన ఎస్సీ సర్టిఫికేట్‌ను రద్దు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితుడు అక్కల రామిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై ఏపీ హైకోర్టు స్పందించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, బాపట్ల జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, పిట్లలవానిపాలెం తహశీల్దార్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను జూన్ 18కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఇటీవల ఈమేరకు ఉత్తర్వులు ఇచ్చారు. క్రైస్తవ మతంలోకి మారిన పాస్టర్ చింతాడ ఆనంద్ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల రామిరెడ్డి, - మిగతా3లో



## సిక్కిం అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంది

- ఆ విధానాలకు కేంద్రం కట్టుబడి ఉంది
- సిక్కిం పర్యటనలో ప్రధాని మోదీ
- రాష్ట్ర ఆవిర్భావ ముగింపు వేడుకల్లో ప్రసంగించిన మోదీ
- 'ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని సిక్కిం అద్భుతంగా ప్రతిబింబిస్తోంది
- కాంగ్రెస్‌పై విమర్శలు

2

## రాష్ట్రంలో మరో చారిత్రక ఘట్టం

# ఆవిష్కృతం




- గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్..
- దేశానికే గ్రోత్ గ్రోత్ ఇంజన్ విశాఖ
- పెట్టుబడుల్లోనే కాదు.. ప్రాజెక్టుల గ్రౌండింగులోనూ ఏపీనే నెంబర్--1
- గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన
- భూమిపూజ చేసిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

**విశాఖపట్నం**

సెర్చ్ గ్రోత్ ఇంజన్‌గా మొదలైన గూగుల్.. విశాఖలో ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ద్వారా దేశానికే గ్రోత్ ఇంజిన్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ రంగంలో ఏపీలో కొత్త శకానికి శ్రీకారం చుడుతున్న రోజుగా 2026 ఏప్రిల్ 28వ తేదీ గుర్తుండి పోతుందని చెప్పారు. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏర్పాటుకు మంగళవారం విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రా, క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, - మిగతా3లో

## తాగునీటి సమస్య పరిష్కారానికి కంట్రోల్ రూమ్



- మూడు శాఖలు సమన్వయం చేసుకునేలా చర్యలు
- రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టం
- మీడియా సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం**

తాగునీరు, విద్యుత్ సమస్య రాకుండా వెంటనే స్పందించేందుకు మూడు శాఖలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, దీనివల్ల భవిష్యత్ తరాలకు ఎంతో మేలు జరుగుతుందనీ అన్నారు. జిల్లాలో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, శ్రీ సత్యసాయి వాటర్ బోర్డు స్కీమ్, సిపిడబ్ల్యూ స్కీమ్స్, గ్రామస్థాయిలో పథకాల - మిగతా3లో

## ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ఆలోచన లేదు

- బంగాల్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారన్న ఊహాగానాలను తోసిపుచ్చిన కేంద్రం
- "పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రతిపాదన ఏదీ లేదు"

2



## రాజకీయాల కోసమే రిజర్వేషన్ బిల్లు

- ఆ పాపానికి మోదీ ప్రాయశ్చిత్తం చేసుకునే సమయం వచ్చింది: కాంగ్రెస్
- లోక్‌సభలో ప్రస్తుత సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్
- ఆల్ పార్టీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరిన జైరాం రమేశ్

2





## ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో మాస్ కాపీయింగ్

- కెమెరాల కళ్లకు చిక్కిన 20 మంది వైద్య విద్యార్థులు
- ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వార్షిక పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్
- నిఘా కెమెరాల కళ్లకు చిక్కిన 20 మంది వైద్య విద్యార్థులు
- పరీక్షలు పారదర్శకత విషయంలో రాజీపడొద్దన్న మంత్రి సత్యకుమార్

2

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు విజనరీకి హ్యాట్సాఫ్

- విజనరీ నాయకత్వం ఉన్న చంద్రబాబుతో ఏపీ అభివృద్ధి సాధ్యం
- విశాఖను ఇకనుంచి ఏఐ పట్నంగా పిలవాలి
- గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్
- చంద్రబాబు, లోకేశ్ చొరవ, నిరంతర కృషి వల్లే ఇది సాధ్యమవుతోంది
- విజనరీ నాయకత్వం ఉన్న చంద్రబాబుతో ఏపీ అభివృద్ధి సాధ్యం




**అమరావతి**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ఏఐ పట్నం కాబోతుందని కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ అన్నారు. దేశం గర్వించే విజనరీ లీడర్ చంద్రబాబు కితాబిచ్చారు. గతంలో సైబరాబాద్ నిర్మించారని, ఆయన నిర్మించిన సైబర్ టవర్ ఐటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. మరోసారి చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ఐటీపట్నం కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. " విశాఖను ఇకనుంచి ఏఐ పట్నంగా పిలవాలి. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు విజనరీకి హ్యాట్సాఫ్. సాంకేతికరంగంలో నూతన ఆవిష్కరణలకు తపన చాలా అవసరం. చంద్రబాబు, లోకేశ్ చొరవ, నిరంతర కృషి వల్లే ఇది దేశం గర్వించే విజనరీ లీడర్ చంద్రబాబు కితాబిచ్చారు. గతంలో సైబరాబాద్ నిర్మించారని, ఆయన నిర్మించిన సైబర్ టవర్ ఐటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. మరోసారి చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ఐటీపట్నం కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. " విశాఖను ఇకనుంచి ఏఐ పట్నంగా పిలవాలి. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు విజనరీకి హ్యాట్సాఫ్. సాంకేతికరంగంలో నూతన ఆవిష్కరణలకు తపన చాలా అవసరం. చంద్రబాబు, లోకేశ్ చొరవ, నిరంతర కృషి వల్లే ఇది - మిగతా3లో



## మే రెండో వారంలో భారత్‌కు ఎస్-400 గగనతల వ్యవస్థలు

- పాక్ సరిహద్దుల్లోనే మెహరింపు
- పాకిస్తాన్ నుంచి వచ్చే ముప్పును నిర్మూలించేందుకు రాజస్థాన్‌లోని సరిహద్దు వెంబడి వీటిని మోహరించనున్నట్లు వెల్లడి
- వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా గతంలో ఎన్నడూ ఉపరితలంపై నుంచి గగనతల లక్ష్యాన్ని ఛేదించింది లేదు.


2

# ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో మాస్ కాపీయింగ్

వైద్య విద్య వార్షిక పరీక్షల్లో మాల్-ప్రాక్టీసుకు పాల్పడుతున్న కొందరు విద్యార్థులు నిఘా కెమెరాల కళ్లకు దొరికిపోతున్నారు. ఎంబీబీఎస్, పీజీ, డెంటల్, ఆయుష్ విద్యార్థుల్లో ఇప్పటివరకు 20 మంది కాపీయింగ్‌కు పాల్పడుతూ అడ్డంగా దొరికారు. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచేందుకు వైద్య, ఆరోగ్య శాఖ గత జనవరిలో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్?లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కెమెరాల ద్వారా పరీక్షలు రాసే విద్యార్థుల కదలికలను నిశితంగా గమనిస్తున్నారు. ఈ క్రమంలో రహస్యంగా చీటీల ద్వారా విద్యార్థులు జవాబులు రాస్తూ కెమెరాల కళ్లకు దొరికిపోతున్నారు. దేశంలో కర్ణాటక అనంతరం ఆంధ్రప్రదేశ్?లో వైద్యవిద్య పరీక్షల్లో పారదర్శకత పెంచేందుకు విశ్వవిద్యాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా కళాశాలల్లో జరిగే పరీక్షల నిర్వహణను నిశితంగా పర్యవేక్షణ చేస్తున్నారు.

మాల్?ప్రాక్టీసింగ్?కు పాల్పడ్డ 20 మంది విద్యార్థులు: అదే విధంగా ఏప్రిల్ 2 నుంచి దశల వారీగా ప్రారంభమైన యూజీ మెడికల్, పీజీ మెడికల్, ఆయుష్, డెంటల్ వార్షిక పరీక్షల సందర్భంగా మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతూ 14 మంది అబ్బాయిలు, 6 గురు అమ్మాయిలు దొరికినట్లు అధికారులు మంత్రి సత్యకుమార్?కు సమీక్ష సందర్భంగా వివరించారు. వైద్య విద్య అత్యంత ముఖ్యమైందని పరీక్షలు పారదర్శకంగా జరిగితేనే మెరిట్ విద్యార్థులకు న్యాయం జరుగుతుందని ఇందులో రాజీపడొద్దని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రవేశ మార్గాల్లో తనిఖీలు దాటుకుని పలువురు విద్యార్థులు సెల్?ఫోన్?లను సైతం ఎగ్జామినేషన్ హాళ్లల్లోనికి తీసుకొచ్చి పట్టుబడ్డారు. నిషిద్ధ స్మార్ట్ వాచీల సాయంతో జవాబులు రాసేందుకు ప్రయత్నించిన విద్యార్థులు సైతం కెమెరాలకు చిక్కారు.

ఏపీలో 28 మెడికల్, 9 డెంటల్, 7 ఆయుష్ కళాశాలల్లో అమర్చిన 540 కెమెరాలతో విశ్వవిద్యాలయంలోని కమాండ్



కంట్రోల్ రూమ్ కనెక్ట్ అయి ఉంది. కెమెరాల ద్వారా ఇక్కడున్న సిబ్బంది నిశితంగా విద్యార్థుల కదలికలు గమనిస్తున్నారు. దృశ్యాల ద్వారా మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతున్నట్లు అనుమానం వచ్చిన వెంటనే అక్కడున్న విశ్వవిద్యాలయం తరపున పనిచేస్తున్న అబ్జర్వర్?లకు సమాచారాన్ని పంపుతున్నారు. అబ్జర్వర్ వెంటనే సదరు గదిల్లోనికి వెళ్లి చెప్పిన ఆనవాళ్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేస్తున్నారు. ఇందులో మంగళవారం పరీక్షలు రాసిన విద్యార్థుల్లో ముగ్గురు పట్టుబడ్డారు.

**కేసులను పరిశీలిస్తున్న ప్రత్యేక కమిటీ**

వీరిలో ఇద్దరు హోమియో, ఒకరు ఆయుర్వేద విద్యార్థి మాల్ ప్రాక్టీసుకు పాల్పడ్డారని,ఈ విధంగా మంగళవారం వరకు 20 మంది విద్యార్థులు పట్టుబడగా, వీరిలో 16 మంది చీటీలు, ఇద్దరు స్మార్ట్ వాచీలు, ఇద్దరు సెల్ ఫోన్లు వాడుతూ దొరికారు. విద్యార్థుల మాల్ ప్రాక్టీసు కేసులను ప్రత్యేక కమిటీ పరిశీలిస్తుంది. సదరు కేసుల తీవ్రతను అనుసరించి గరిష్ఠంగా రెండేళ్ల వరకు విద్యార్థులను డీబార్ చేసే అవకాశం ఉంది. పరీక్షల నిర్వహణలో నేరుగా పాల్గొనేవారు ఎవరూ సెల్ ఫోన్?లను పరీక్షలు జరిగే సమయాల్లో వాడకూడదు. కానీ పలువురు ఇన్విజిలేటర్లు ఈ నిబంధనలను అతిక్రమించారు.

దీనికితోడు రెండు ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఒక్కొక్క ఇన్విజిలేటర్ విద్యార్థుల ముందు సెల్?ఫోన్ చూస్తూ ఉండడం కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి గమనించారు. ఇక్కడి నుంచి వెళ్లిన సమాచారం ప్రకారం చీఫ్ సూపరింటెండెంట్లు సదరు ఇన్విజిలేటర్లను తనిఖీచేసి, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని మూడేళ్లపాటు

# మతం మారితే ఎస్సీ హోదా పోతుంది

-మొదటిపేజీ తరువాయి

మరికొందరిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయగా చందోలు పోలీసులు 2021లో కేసు నమోదు చేశారు. తమ స్థలాన్ని ఆక్రమించి అందులో చర్చి నిర్మించిన నేపథ్యంలో ప్రశ్నించినందుకు వైఎస్సార్సీపీ నేతల ప్రోద్బలంతో పాస్టర్ ఆనంద్ తనతోపాటు తన కుటుంబ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తప్పుడు కేసు పెట్టారని ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రామిరెడ్డి తదితరులు 2022లో హైకోర్టును ఆశ్రయించారు.

మతం మారితే ఎస్సీ హోదా పోతుంది:

ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సీ హోదా కోల్పోతారని, పాస్టర్ ఆనంద్ ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని తీర్పు ఇచ్చింది. పాస్టర్ ఫిర్యాదుతో పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేస్తూ 2025 ఏప్రిల్ 30న తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై పాస్టర్ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం మతం మారితే ఎస్సీ హోదా పోతుందని, క్రైస్తవాన్ని స్వీకరించిన వారు ఎస్సీల కిందకు రారని స్పష్టం చేస్తూ ఈ ఏడాది మార్చి 24న తీర్పు ఇచ్చింది.

హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో తప్పుడు మార్గంలో పాస్టర్ ఆనంద్ పొందిన ఎస్సీ ధ్రువపత్రాన్ని రద్దు చేయాని, చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ధ్రువపత్రంతో మోసపూరితంగా పొందిన ప్రభుత్వ ప్రయోజనాల సొమ్మును రాబట్టాలని, ఆయనకు ప్రభుత్వ ప్రయోజనాలను నిలిపివేయాలంటూ అక్కల రామిరెడ్డి తాజాగా హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించినా చర్యలు లేవని పిటిషనర్ తరఫున న్యాయవాది ముదునూరి పృధ్వీరాజు వాదనలు వినిపించారు . ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి కౌంటర్ వేయాలని ప్రతివాదులను

# గోదావరి జిల్లాల్లో డీజిల్ కొరత

కాకినాడ

హర్మూజ్ జలసంధిలో ఇరాన్, అమెరికా దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఏపీలోనూ డీజిల్ సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. రోజురోజుకు ఆ దేశాల మధ్య పెరుగుతోన్న ఉద్రిక్తత ఏక్షణాన ఆయిల్ సంక్షోభం తలెత్తుతుందోనన్న భయం అన్ని రంగాల్లోనూ కనిపిస్తోంది. ఆయిల్ డీలర్లు ముందస్తుగా చెల్లింపులు చేస్తేనే బంకులకు డీజీల్, పెట్రోల్ సరఫరా చేస్తామన్న నిర్ణయంతో అటు ఆయిల్ సరఫరా దారులు, బంకుల యజమానుల మధ్య తలెత్తిన ఆర్థిక లావాదేవీల సమస్యలతో చాలా బంకుల్లో డీజీల్, పెట్రోల్ సరఫరా కానీ పరిస్థితి కనిపిస్తోంది. గత రెండు మూడు రోజులుగా ఉభయ గోదావరి జిల్లాల్లో చాలా బంకుల్లో డీజీల్ నిల్ అనే బోర్డులే దర్శనం ఇచ్చాయి.. ఇది ఒకింత ఆందోళన కలిగించే అంశంగా పరిణమించి ప్రజల్లో పానిక్ పరిస్థితిలోకి నెట్టింది. డీజీల్ కొరత వస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో డీజీల్ విక్రయాలు జరుపుతోన్న బంకుల వద్ద డబ్బాలు పట్టుకుని బారులు తీరారు. భారీ వాహనాలు, లారీలు, టిప్పర్లు, కళాశాల బస్సులు కూడా బంకులకు వరుస కట్టాయి. మరో పక్క డీజీల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరుగుతాయన్న ప్రచారం నేపథ్యంలో కొందరు డీలర్ల కావాలనే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ఇదిలా ఉంటే రైతులు అవసరానికి మంచి డబ్బాల్లోనూ, ట్యాంకుల్లోనూ నింపి మరీ డీజీల్ ను కొనుగోళ్లు చేస్తున్నారు. ఒక్కసారిగా పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతోన్న వాహనాలు, సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారంతో అధికారులు స్పందించారు.. డీజీల్ కొరత ప్రస్తుతం లేదని, ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నారు.డీజీల్ కొరత ప్రభావం వ్యవసాయ, ఆక్వా, రవాణా రంగాలపై తీవ్రంగా ప్రభావం పడుతుందంటున్నారు. ఇప్పటికే చాలా బంకుల్లో డీజీల్ లభ్యత లేకపోవడంతో డీజీల్‌తో నడిచే వాహనాలు నిలిపివేసే పరిస్థితి పలు చోట్ల కనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఉభయ గోదావరి జిల్లాలో రబీ కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. 95 శాతం కోతలన్నీ వరికోత యంత్రాల ద్వారానే జరుగుతుండగా డీజీల్ కొరత ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పది రోజులపాటు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులు వరి కోతలను మరింత స్పీడ్ పెంచారు. ఉభయ గోదావరి జిల్లాకు ఆయువుపట్టు అయిన ఆక్వారంగం కూడా డీజిల్ కొరత గనుక జరిగితే తీవ్ర సంక్షోభం ఎదుర్కోవాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు. వేసవి కాలం కావడంతో విద్యుత్తు కోతలు తీవ్రంగా ఉంటాయని, జనరేటర్లకు డీజీల్



వినియోగం భారీగా అవసరం ఉన్న నేపథ్యంలో ఇబ్బందులు తప్పవన్న ఆలోచనతో చెరువుల వద్ద డీజీల్ నిల్వలు ఉండేలా చూసుకుంటున్నారు. బంకుల వద్ద లారీలు, కళాశాల బస్సులు క్యూ కడుతుంటే డీజీల్‌తో నడిచే కార్లు, ఇతర వాహనాల డిక్కీల్లో అదనంగా డబ్బాలు తెచ్చుకుని మరీ డీజీల్ పట్టించుకుంటున్నారు. కొంత మంది ఆక్వా రైతులు 200 లీటర్ల సామర్థ్యం ఉన్న డబ్బాల్లో డీజీల్ పట్టించి ట్రాక్టర్లపై తరలించుకుపోతున్నారు.పెట్రోల్, డీజీల్ సరఫరా విషయంలో బంకుల యజమానులు ఆయిల్ డీలర్లకు ముందస్తుగానే చెల్లింపులు చేయాలన్న నిభందనల కొన్ని రోజులుగా అమలు చేస్తున్నారు. దీంతో కొన్ని బంకుల యజమానులు చెల్లింపులు ఆలస్యంగా చేయడం, కొన్ని బంకుల యజమానులు అసలు ముందస్తు డిపాజిట్‌లు చేయకపోవడం వల్ల చాలా బంకుల వద్ద డీజీల్ నిల్ బోర్డులు ఎక్కవగా కనిపిస్తున్నాయంటున్నారు. బంకుల వద్ద మాత్రం డీజీల్ నిల్ అనే బోర్డులు కనిపిస్తుండడంతో సామాన్య ప్రజలు, వాహన దారులు మాత్రం డీజీల్ కొరత వస్తుందన్న అనుమానంతో అవసరం లేకపోయినా అవసరానికి మించి కొనుగోళ్లు చేయడంతో గత మూడు రోజులుగా తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలో పలు బంకుల్లో డీజీల్ నిల్ బోర్డులు దర్శనం ఇస్తున్నాయి.ఆయిల్ బంకుల వద్ద తలెత్తుతోన్న ప్యానిక్ పరిస్థితులకు ప్రధాన కారణం కొన్ని రోజుల పాటు డీజీల్ దొరకదన్న ప్రచారమే కారణంగా కనిపిస్తోంది. దీని వల్ల డీజీల్ అవసరానికి మంచి కొనుగోళ్లకు వాహన దారులు ఎగబడుతున్నారు. పెట్రోల్ విషయంలో అయితే పెట్రోల్ తో నడిచే ద్విచక్రవాహనాలు, లైట్ మోటారు వెహికల్ తమ అవసరానికి మించి కొనుగోళ్లు చేసినా ఈ పెట్రోల్ కొరత ప్రభావం కేవలం రెండు మూడు రోజులు మాత్రమే కనిపిస్తుందని, ఎందుకంటే వారు నింపిన పెట్రోల్ వినియోగించుకున్నాకే మళ్లీ బంకుల వద్దకు వస్తారని, అయితే డీజీల్ విషయంలో మాత్రం భిన్నంగా ఉంటుందంటున్నారు. రవాణా రంగంలో భారీ వాహనాలకు ఎక్కువగా డీజీల్ అవసరం, వ్యవసాయ, ఆక్వా రంగానికి భారీగా వినియోగం ఉండడం వల్ల డీజీల్ కొరత ప్రభావం ఆయా రంగాలపై తీవ్రంగా పడుంతుంటని ఆందోళన వ్యక్తం అవుతుంది.డీజీల్ అవసరాలకు సరిపడా డీజీల్ నిల్వలున్నాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. డీజీల్ సరఫరాపై నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక కలెక్టరేట్‌లో ఆయిల్ కంపెనీల ప్రతినిధులు మరియు జిల్లా పెట్రోల్ బంక్ డీలర్ల అసోసియేషన్ తో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి పలు ఆదేశాలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి కోతల సీజన్ మరియు ఆక్వా రంగం అవసరాల దృష్ట్యా డీజిల్ కొరత అనే మాట వినపడకుండా డిమాండ్ సప్లైలు పాటిం చాలని ఆదేశించారు. ఎవరైనా డీలర్లు ఉద్దేశ పూర్వకంగా నిల్వలను దాచినా లేదా కృత్రిమ కొరతను సృష్టించినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దనీ హెచ్చ రించారు.చమురు నిల్వలు నిండు కుంటాయనే భయంతో బంకుల వద్ద భారీగా క్యూ కట్టవద్దని వాహనదారులు తమకు అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగో లు చేయాలన్నారు. పుకార్లను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబ డతాయ న్నారు అంతర్జా తీయ ఉద్రిక్తతల సమయంలో చమురు సరఫరా లు నిలిచిపోతాయనే ప్రచారం లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ఆయిల్ కంపెనీ వద్ద

## రాష్ట్రంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్, భారతీ ఎంటర్ ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ చైర్ పర్సన్ జీత్ అదానీ, గూగుల్ ఇండియా ప్రతినిధి ప్రీతి లొబానా పాల్గొన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ ట్రా భాగస్వామ్యంతో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో క్లౌడ్ డేటా సెంటర్ ను గూగుల్ ఏర్పాటు చేస్తోంది. 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నారు. తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 601 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఏపీ చరిత్రలో కొత్త టెక్ శకానికి శ్రీకారం చుడుతున్న రోజు ఇది. గూగుల్ రాక విశాఖకే కాదు ఏపికి ఓ గేమ్ చేంజర్. 30 ఏళ్ల క్రితం సైబరాబాద్ నగరాన్ని ఐటీ సిటీగా నిర్మాణం చేస్తే సంపద సష్టికి కేంద్ర అయ్యింది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత చరిత్రలో 2026 ఏప్రిల్ 28వ తేదీ శాశ్వతంగా నిలిచిపోతుంది. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో టెక్నాలజీ రంగంలో ఏపీ తలెత్తుకుని నిలబడుతుంది. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దేశానికి ఏఐ డేటా గేట్ వేగా ఏపీ నిలుస్తుంది.

**సెర్చ్ గ్రోత్ ఇంజన్‌గా మొదలైన గూగుల్ సంస్థ...**

భారత్ గ్రోత్ గ్రోత్ ఇంజన్ గా మారుతుంది. ప్రతీ ఒక్కరూ గూగుల్‌లో సెర్చ్ చేస్తే గూగుల్ ఏపీని సెలెక్ట్ చేసుకుంది"అని ముఖ్యమంత్రి చెప్పారు. "ఏపీ ప్రభుత్వం అందిస్తున్న స్పీడ్ ఆఫ్ గవర్నెన్సుకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ నుంచి కూడా సహకారం తీసుకుంటాం. సీఎంఓలోని నలుగురు కార్యదర్శులతో పాటు నాకు కొత్తగా ఏఐ అసిస్టెంట్ కూడా సుపరిపాలన అందించేందుకు సహకారం అందిస్తుంది. గూగుల్ రావటంతో విశాఖలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఉత్తరాంధ్ర అంటే గతంలో వలసలు, వెనకబాటుతనం, నిరుద్యోగం కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకే వలస వస్తారు. ట్యాలెంట్ మైగ్రేషన్ ముగిసింది. విశాఖ ఇకపై టాలెంట్‌కు డెస్టినీగా నిలవనుంది. విశాఖకు గూగుల్ సెంటరును తీసుకురావడంలో లోకేష్ చొరవను ప్రశంసిస్తున్నాను. లోకేష్ తొలిసారి గూగుల్ సెంటర్ సందర్శించినప్పుడు విశాఖకు గూగుల్ వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, గుమ్మిడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

గురించి అనలైజ్ చేసామన్నారు. జిల్లాలో శ్రీ సత్యసాయి తాగునీటి పథకానికి సంబంధించి విద్యుత్ శాఖకు దాదాపు రూ. 310 కోట్ల బకాయిలు ఉన్నాయని, అలాగే ఉద్యోగుల జీతాల కోసం మరో రూ. 30 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. పిఏబిఆర్ వద్ద పంపింగ్ కేంద్రాలలో మోటార్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, స్టాండ్‌బై మోటార్లు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, పీఏబీఆర్ డ్యామ్ వద్ద మోటార్ల మరమ్మతుల కోసం తక్షణమే రూ. 3.5 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. తాగునీటి మరియు విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి మూడు శాఖలతో (తాగునీటి, విద్యుత్, పంచాయతీ రాజ్) కలిపి ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో పైపులు పగిలినా లేదా విద్యుత్ సమస్యలు తలెత్తినా గంట వ్యవధిలోనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బాధ్యులను చేస్తూ 'ఫస్ట్ రెస్పాన్స్' వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, పంపింగ్ సమయాన్ని పెంచాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎక్కడైనా 18 గంటల పంపింగ్ ఉంటే దానిని 20 గంటలకు, 20 గంటలు ఉన్న చోట 22 గంటలకు పెంచాలని సూచించనట్లు వెల్లడించారు.

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు విజనరీకి హ్యాట్సాఫ్

-మొదటిపేజీ తరువాయి

సాధ్యమవుతోంది. విజనరీ నాయకత్వం ఉన్న చంద్రబాబుతో ఏపీ అభివృద్ధి సాధ్యం. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నా. ప్రధాని మోదీ విజన్‌కు కూడా సెల్యూట్ చేస్తున్నా. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతం. సమస్యలకు పరిష్కారం చూపడంలో లోకేశ్, యువనేతలకు ఆదర్శం. ఏఐ డేటా హబ్ ప్రాజెక్టు నిర్మాణంపై లోకేశ్‌కు చక్కటి స్పష్టత ఉంది. మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని ఇద్దరూ చక్కటి వక్తలు. రామ్మోహన్, పెమ్మసాని ఇద్దరూ పార్లమెంటులో బాగా మాట్లాడతారు." కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ అన్నారు.

**ప్రపంచంలో కీలకపాత్ర**

" విశాఖ ఏఐ డేటా హబ్ ప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానించుకుందాం. తయారీ రంగంలోనూ నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. గూగుల్ వంటి పెద్ద సంస్థ విశాఖకు రావడం శుభపరిణామం. కేంద్రం నుంచి సహకారాన్ని అందించడంలో వెనుకడుగు లేదు. మారుతున్న కాలంలో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకంగా మారింది. ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా ఇప్పుడు భారత్‌ను ప్రపంచం గుర్తిస్తోంది. ఎలక్ట్రానిక్స్ సరఫరా గొలుసులో ఇప్పుడు భారత్‌ది కీలకపాత్ర. సెమీ కండక్టర్ల తయారీ ప్రపంచంలో కీలకపాత్ర పోషిస్తోంది. డాలర్ విలువైన చిప్ దొరకకపోతే మిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తి ఆగిపోతుంది. సెమీ కండక్టర్ల తయారీపై భారత్ 2024 నుంచి దృష్టి సారించింది. భారత్‌లోని కొన్ని ప్లాంట్లు రెండేళ్లలో వాణిజ్యపరంగా సెమీకండక్టర్లను ఉత్పత్తి చేయబోతున్నాయి." అని అశ్వినీవైష్ణవ్ తెలిపారు.




**ఏపీలో వంద శాతం ఎలక్ట్రిఫికేషన్**

" విశాఖ నుంచి 3 సముద్ర గర్భ కేబుళ్లు అందుబాటులోకి రాబోతున్నాయి. ఒక కేబుల్ ఆస్ట్రేలియాకు వెళుతుంది. రెండో కేబుల్ యూరప్ నుంచి అమెరికాకు వెళ్తుంది. మూడో కేబుల్ గుడ్‌హోప్ నుంచి అమెరికాకు వెళ్తుంది. ఈ మూడు సముద్ర గర్భ కేబుళ్లు చక్కటి మౌలిక వసతులు అందిస్తాయి. రైల్వే నెట్‌వర్క్‌లో ఏపీలో వంద శాతం ఎలక్ట్రిఫికేషన్. 1,759 కిలోమీటర్ల రైల్వేట్రాక్ ఇప్పటికే పూర్తయింది. 3,300 కిలోమీటర్ల రైల్వేట్రాక్ నిర్మాణం జరుగుతోంది. న్యూజనరేషన్ రైళ్లు ఏపీకి 16 వందేభారత్ రైళ్లు సర్వీసులు. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుంది. డబులింజన్ సర్కారులో ఏపీకి రైల్వే నిధులు భారీగా పెరిగాయి. ఉమ్మడి ఏపీలో కేవలం రూ. 800 కోట్ల రైల్వే నిధులు వచ్చేవి. ఇప్పుడు ఒక్క ఏపీకే రూ.10 వేల కోట్లకుపైగా రైల్వే నిధులు వస్తున్నాయి. ప్రస్తుతం రూ. లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు ఏపీకి ఉన్నాయి. అమరావతి నుంచి హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ రాబోతోంది. 70 నిమిషాల్లో అమరావతి నుంచి హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ వెళ్తుంది." అని అశ్వినీవైష్ణవ్ వెల్లడించారు.

**దక్షిణాది ముఖచిత్రం మారబోతోంది**

" మోదీ సర్కారుకు దక్షిణాదిపై ఏమాత్రం వివక్ష లేదు. బుల్లెట్ రైళ్ల ద్వారా దక్షిణాది ముఖచిత్రం మారబోతోంది. అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మధ్య కనెక్టివిటీ పెరగబోతోంది. బుల్లెట్ రైళ్లతో హైస్పీడ్ డైమండ్ ఏర్పాటుకాబోతుంది.హైస్పీడ్ డైమండ్ దక్షిణాది పట్ల మా నిబద్ధతకు తార్కాణం. దక్షిణాది పట్ల వివక్ష ఉందని విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. విపక్షాల తప్పుడు ప్రచారాన్ని అభివృద్ధితో తిప్పికొడుతున్నాం. అన్ని రంగాల్లో దక్షిణాదికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి. రైల్వేలు, హైవేలు, విద్యుత్, పోర్టులు అన్ని రంగాల్లోనూ భారీ పెట్టుబడులు. మోదీ సర్కారు అన్ని రాష్ట్రాలకూ సమాన అవకాశాలు కల్పిస్తుంది." అని కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ తెలిపారు. వందేభారత్ రైళ్లు సర్వీసులు. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుంది. డబులింజన్ సర్కారులో ఏపీకి రైల్వే నిధులు భారీగా పెరిగాయి. ఉమ్మడి ఏపీలో కేవలం రూ. 800 కోట్ల రైల్వే నిధులు వచ్చేవి. ఇప్పుడు ఒక్క ఏపీకే రూ.10 వేల కోట్లకుపైగా రైల్వే నిధులు వస్తున్నాయి. ప్రస్తుతం రూ. లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు ఏపీకి ఉన్నాయి. అమరావతి నుంచి హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ రాబోతోంది. 70 నిమిషాల్లో అమరావతి నుంచి హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ వెళ్తుంది." అని అశ్వినీవైష్ణవ్ వెల్లడించారు.

**దక్షిణాది ముఖచిత్రం మారబోతోంది**

" మోదీ సర్కారుకు దక్షిణాదిపై ఏమాత్రం వివక్ష లేదు. బుల్లెట్ రైళ్ల ద్వారా దక్షిణాది ముఖచిత్రం మారబోతోంది. అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మధ్య కనెక్టివిటీ పెరగబోతోంది. బుల్లెట్ రైళ్లతో హైస్పీడ్ డైమండ్ ఏర్పాటుకాబోతుంది.హైస్పీడ్ డైమండ్ దక్షిణాది పట్ల మా నిబద్ధతకు తార్కాణం. దక్షిణాది పట్ల వివక్ష ఉందని విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. విపక్షాల తప్పుడు ప్రచారాన్ని అభివృద్ధితో తిప్పికొడుతున్నాం. అన్ని రంగాల్లో దక్షిణాదికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి. రైల్వేలు, హైవేలు, విద్యుత్, పోర్టులు అన్ని రంగాల్లోనూ భారీ పెట్టుబడులు. మోదీ సర్కారు అన్ని రాష్ట్రాలకూ సమాన అవకాశాలు కల్పిస్తుంది." అని కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ తెలిపారు.

# దానాలన్నింటిలో కల్లా అన్నదానం మిన్న.

**- మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28 భారతీయ జనతా మహిళా మోర్చా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం వేంపల్లెలో స్థానికంగా ఉన్నటువంటి అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నిషిధ రాజు పుట్టినరోజును ఒక సేవా దృక్పథంతో జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. హిందూ సాంప్రదాయంలో అన్నదానం అత్యంత పవిత్రమైన మరియు గొప్ప దానంగా భావించబడుతుంది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అంటారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం వల్ల వారి కడుపు నిండటమే కాకుండా, వారి ఆత్మ సంతృప్తి చెందుతుందని, దీనివల్ల గొప్ప పుణ్యఫలం లభిస్తుందని నమ్మకం. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి పెద్దలు, బీజేపీ పార్టీ శ్రేణులు నిషిధ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆమెకు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ , వేంపల్లె మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య , కడప జిల్లా వాణిజ్య దొంతు సుమన్ , చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల కొండ్రాయుని పరామర్శించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28

వేంపల్లె శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు (కొండయ్య )ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులో కడుపుకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు.ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,బండారు వెంకటేశు, నామా వినయ్ , ఐచర్ రమణ కొండయ్యను ఇంటి వద్ద పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కొండయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పవన్ కళ్యాణ్ బాగుండాలి

**పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని మసీదు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు.**

**ఇంత అభిమానం ఉన్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ ఒక్కరే అన్న జనసైనికులు.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28

జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్.హరీష్ నేతృత్వంలో జనసేన పార్టీ వేంపల్లె నాయకులు గోసుల ఆంజనేయులు మాట్లాడుతూ, మా తెలుగు ప్రజలు ఎవరి మీద అంత త్వరగా అభిమానం పెంచుకోరు కానీ ఒక్క సారి పెంచుకుంటే చనిపోయే వరకు వదిలిపెట్టరు. అంతా అభిమానం,ఆదరణ ఉన్న ఏకైక నాయకుడే మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్కరే అని అన్నారు. అటువంటి వ్యక్తి నాలుగు గోడలకే పరిమితం కాకూడదు అని త్వరగా కోలుకొని జనసంద్రం లోకి రావాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. నీతికి నిజాయితీకి మారుపేరైన పవన్ కళ్యాణ్ ఎప్పుడెప్పుడా రాజకీయ కార్యక్రమంలో పాల్గొంటారని కొన్ని కోట్ల మంది ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధీర్ రెడ్డి, దేవా, శ్యామ్,ఇడుపులపాయ జయచంద్ర, పట్టెంఉదయ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు, హత్యలు క్షమించరాని నేరం.

**- చేసిన తప్పులు, నేరాలపై వార్తలు రాస్తే చంపేస్తారా?**

**- టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28

జర్నలిస్టులు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధి లాంటి వారని, జర్నలిస్టులపై దాడులు, హత్యలు క్షమించరాని నేరమని తెలుగుదేశం పార్టీ వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వి.కొత్తకోట, ఆంధ్రజ్యోతి ఏబిఎన్ విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య అత్యంత బాధాకరమన్నారు. చేసిన తప్పులపై, నేరాలపై వార్తలు రాస్తే చంపేస్తారా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటివి చోటు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. జర్నలిస్టులు సమాజ హితులని, ప్రజాస్వామ్యం నిలబడాలంటే స్వేచ్ఛాయుతమైన జర్నలిజం తప్పనిసరి చేయాలన్నారు. జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా అండగా ఉంటుందని తెలిపారు.

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఉప రాష్ట్రపతి శ్రీ సి పి రాధాకృష్ణన్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 28 ఏప్రిల్ తిరుపతి రూరల్ లో మంగళవారం తిరు చానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకు న్నారు ఆలయం వద్దకు చేరుకున్న గౌ॥ ఉపరాష్ట్రపతికి అర్చకులు సంప్రదాయబద్ధంగా ఇస్తికాపాల్ స్వాగతం పలికారు. ఆయన ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ ఈవో శ్రీ ఎం. రవిచంద్ర అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, జేఈవో వి వీరబ్రహ్మం, జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరు చానూరు ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపాలు చంద్రబాబు, మోడీ ప్రభుత్వాలు.

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28 కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం రైతుల పాలిట శాపాలుగా మారాయని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం వేంపల్లి లో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతులు పండించిన ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. అడిగే వారు లేరు కొనేవారు లేరు.ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉలుకు పలుకు లేకుండా పడి ఉన్నాయి అని ఆవేదన వెలిబుచ్చారు. రాష్ట్రంలో మొక్కజొన్న పండించిన రైతులు విలవిలలాడుతున్నారు. ఈ రబీ సీజన్లో 42.0 6 లక్షల మెట్రిట్ టన్నుల మొక్కజొన్న దిగుబడి వచ్చింది. కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన కనీసం మద్దతు ధర క్వింటాలకు రు 2,400, కానీ మార్కెట్లో రైతులు క్వింటాలకు 1600 రూపాయలకు మాత్రమే అమ్ముకుంటు న్నారు. ఒక్కొక్క క్వింటాల్ మీద రైతు దాదాపు 800 రూపాయలు నష్టపోతున్నాడు.ఇంతవరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయలేదు . కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తూ, లేఖలు రాసుకుంటూ ఉన్నాయి . రోమ్ నగరం తగలబడి పోతా ఉంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లు ఉంది మోడీ,చంద్రబాబు ప్రభుత్వాల పనితీరు.పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరిచి కనీస మద్దతు ధరకు మొక్కజొన్న కొంటూ ఉంది. కానీ దార్శనికుని అని చెప్పుకుంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఇప్పటివరకు మొక్కజొన్నకు సంబంధించి ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ఏర్పాటు చేయలేదు.కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసుకుంటూ కూర్చున్నాడు.ఈ లోపల మొక్కజొన్న రైతులు వ్యాపారస్తులు అడిగిన కాడికి అమ్ముకుంటున్నారు.ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కనీస మద్దతు ధరకు కొని రైతులను ఆదుకోవాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గోరుచుట్టుపై రోకటి పోటులా ఇటీవల రసాయన ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి ఒకవైపు గిట్టుబాటు ధర లభించక,వ్యవసాయం గిట్టుబాటు గాక రైతు అల్లాడిపోతుంటే మరొకవైపు కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు అమాంతంగా పెంచడం దుర్మార్గం. 14 -35 -14 గత కొంతకాలం వరకు 50 కేజీల బస్తా 1950 రూపాయలు ఉండగా ఇటీవల 2350 పెంచడం జరిగింది . అంటే ఒక్కొక్క బస్తా మీద 400 రూపాయలు పెరిగింది. మ్యూరేట్ ఆఫ్ పొటాషియం గతంలో 1800 రూపాయలు ఉంటే ఇప్పుడు 1975 రూపాయలు అయింది.అంటే బస్తా మీద 175 రూపాయలు పెంచడం జరిగింది . 24 -24-0- 8 రసాయనికి ఎరువు 50 కేజీల బస్తా ఇటీవల వరకు 1700 రూపాయలు ఉండగా ప్రస్తుతం 2150 రూపాయలు అయింది. అంటే బస్తా మీద 450 రూపాయలు పెరిగింది. ఆక్వా రైతుల పరిస్థితి దయనీయం.ఏరియేటర్ల నిర్వహణకు డీజిల్ అవసరం. డీజిల్ లభించని కారణంగా ఆక్వా రైతులు కోట్ల రూపాయలు నష్టపోతున్నారు.వారి బాధ వర్ణనాతీతం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలోనే డీజిల్,పెట్రోల్ కొరత ఉండడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు,చేతగాని తనానికి నిదర్శనమని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని పెట్రోలు,డీజిల్ కొరత లేకుండా చూడాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి

**- గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

పులివెందుల శాఖ గ్రంథాలయంలో 28వ తేదీ మంగళవారం నుండి వేసవి విజ్ఞాన క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు రిసోర్స్ పర్సన్ గా పోలీస్ కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు. వాటిలో భాగంగా విద్యార్థులకు పుస్తక పఠనం చిత్రలేఖనం నేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలు సమ్మర్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞానం పెంపొందించుకునేటువంటి అంశాలను ఈ సమ్మర్ క్యాంప్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ హెల్పర్ లక్ష్మి నరసమ్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నుండి ప్రజలను విముక్తుల్ని చేయడానికే ప్రజాదర్బార్

**- సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు**

**- పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28గత జగన్ ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యల నుండి విముక్తుల్ని చేయడానికే ప్రజాదర్బార్ ను నిర్వహిస్తున్నట్టు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు మంగళవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని,అలాగే స్థానికంగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# పుస్తక పఠనంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- సొంత నిధులతో గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ చేసిన ఎమ్మెల్సీ**



పులివెందుల రూరల్ కదిలించే వార్త ఏప్రిల్ 28

కడప జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఘనంగా ప్రారంభం జరిగింది.నిరంతర పుస్తక పఠనం ద్వారానే విద్యార్థులు విజ్ఞానవంతులుగా మారి ఉజ్వల భవిష్యత్తును అందుకుంటారని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియాకు బానిసలై విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో ఇటువంటి విజ్ఞాన శిబిరాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి గొప్ప వేదికలని ఆయన కొనియాడారు.



**ప్రశంసనీయమైన పుస్తకాల వితరణ**

ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధికి మరియు విద్యార్థుల విజ్ఞానానికి తోడ్పడేలా, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తన సొంత నిధులతో సేకరించిన పలు విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి వితరణ చేశారు.లి విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.జ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిలయాలు మాత్రమే కావని, అవి జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలని ఎమ్మెల్సీ తెలిపారు.నైపుణ్యాభివృద్ధి ఈ శిబిరంలో నేర్పించే చిత్రలేఖనం, కథలు చెప్పడం, వ్యాస రచన, క్విజ్ వంటి అంశాలు పిల్లల మానసిక వికాసానికి, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాయన్నారు.తల్లిదండ్రుల బాధ్యత: ప్రతి విద్యార్థి రోజుకు కనీసం ఒక గంట పాటు గ్రంథాలయంలో గడిపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దాసరి భానుప్రకాష్ , కడప జిల్లాడి ఈ ఓ షంషుదీన్ ,బి జె పి కడప జిల్లా ఆధ్యక్షుడు సుబ్బారెడ్డి , భీరం విద్యాసంస్థ ల అధినేత, జిల్లా గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, పలువురు విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ఎమ్మెల్సీ స్వయంగా పుస్తకాలను పంపిణీ చేసి, వారిని ఉత్సాహపరిచారు.

# న్యాయం గెలిచింది వైయస్ భాస్కర్ రెడ్డికి ప్రిబెయిల్ మంజూరు

**- వైకాపా నాయకుల కు ఆనంద ఉత్సవం**

**- స్వీట్లు పంపిణీచేసిన వైకాపా నాయకులు**



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ వైకాపా వైయస్ భాస్కర్ రెడ్డి కి న్యాయస్థానం ఫ్రీ బెయిల్ మంజూరు చేయడంతో పులివెందుల పట్టణంలోని వైకాపా నాయకులలో ఆనంద ఉత్సవం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ రసూల్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప ,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లు హాజరై స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని వారు అన్నారు. చేయని తప్పుకు శిక్ష విధించాలని చూస్తే భగవంతుడు ఆయనను కాపాడడం జరిగిందన్నారు. ఆయన మీద కూటమి నాయకులు లేనిపోని ఆరోపణలు గతంలో చేయడం జరిగిందన్నారు. కానీ ఈరోజు న్యాయం గెలిచిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డేరంగుల చంద్రమౌళి, మాజీ కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కనక, దాసరి ఈశ్వరయ్య, సోపాల వీరా, చెన్నూరు కార్తీక్, సంపత్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంధనం కొరతా? ధరల పెంపు కుట్రా

- రైతులు డీజిల్ కొరత తో వ్యవసాయ పనులు నిలిచిపోయాయి
- ఇంధన కొరతపై కేంద్ర సెక్రటరీకి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఫిర్యాదు

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న పెట్రోల్, డీజిల్ మరియు ఎల్‌పీజీ సిలిండర్ల తీవ్ర కొరతపై కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి స్పందించారు.ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ సెక్రటరీ డాక్టర్ నీరజ్ మిట్టల్ ని కలిసి రాష్ట్రంలోని పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా వారికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.కేంద్రం నుండి తగినంత సరఫరా ఉన్నప్పటికీ, రాష్ట్రంలో కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఎంపీ ఆరోపించారు.దీనివల్ల వ్యవసాయం,ఆక్వాకల్చర్ మరియు రవాణా రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.ఇంధన కొరత వల్ల సామాన్య ప్రజలు,ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి వర్గాల వారు నిత్యవసరాల రవాణా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.కొన్ని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సరఫరాను తగ్గించడం, మరోపక్క భారీగా నల్లబజారులో ఇంధనం విక్రయాలు జరుగుతున్నాయని,దీనిపై తక్షణమే విచారణ జరిపించాలని కోరారు.వాణిజ్య గ్యాస్ ధరలు పెరుగుతున్నా,సరఫరాలో అంతరాయం కలగడం వెనుక ఉన్న కారణాలను అన్వేషించాలని విన్నవించారు.రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ పంపిణీ అంతరాయం లేకుండా జరిగేలా చూడాలని, హోర్డింగ్‌కు పాల్పడుతున్న



వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు పెరుగుతున్న ఎల్‌పీజీ ధరల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేలా పర్యవేక్షణ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డి కేంద్ర సెక్రటరీని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన సెక్రటరీ,తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే ప్రజల ఆరోగ్యం

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే ప్రజల ఆరోగ్యం అని మునిసిపల్ కమీషనర్ మునికుమార్ పేర్కొన్నారు.ప్రపంచ కార్మికుల భద్రత మరియు ఆరోగ్య దినోత్సవం (ఏప్రిల్ 28) సందర్భంగా పులివెందుల పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం మరియు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పురపాలక సంఘం కమీషనర్ మునికుమార్ మరియు ఐసిటీసి కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ పనిలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, మరియు వాటిని నివారించే మార్గాలపై ఆయన వివరించారు. కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాల పి పి ఈ వినియోగం, శుభ్రత, మరియు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేశారు. ముఖ్యంగా వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను విశధీకరించారు అలాగే అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మునికుమార్ మాట్లాడుతూ, “పారిశుద్ధ్య కార్మికులు మన సమాజానికి అండగా నిలిచే ముఖ్యమైన సిబ్బంది. వారి ఆరోగ్యం, భద్రతకు పురపాలక సంఘం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి 6 నెలలకు పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి హెల్త్ ప్రొఫైల్ ను రికార్డు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పురపాలక మేనేజర్ సతీష్



కమలాకర్,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పర్యావరణ ఢ పారిశుద్ధ్య కార్యదర్శులు మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యం వలనే డీజిల్ కొరత

- ప్రజల ఇబ్బందులు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని,
- సమస్యలు పరిష్కరించకపోతే
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తాం

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు అసమర్థత వలనే డీజిల్ కొరత ఏర్పడిందని వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వ వైఫల్యం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పాత ఎమ్మెల్యే ఆఫీస్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూగత 5 రోజులుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న కూడా ఇంతవరకు చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని,డీజిల్ కొరత వలన రైతులు, వ్యాపారులు,చిన్న తరహా పరిశ్రమల యజమానులు,చిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చివరకు 108,104 మెడికల్ ఎమర్జెన్సీ వాహనాలు కూడా డీజిల్ లేక స్తంభించిపోయాయి,ఈ కూటమి ప్రభుత్వం లో, రైతులు యూరియా కోసం, మహిళలు గ్యాస్ కోసం, ప్రజలు రేషన్ బియ్యం కోసం, ఇప్పుడు డీజిల్ కోసం పడిగాపులు పడుతున్న ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చీమకుట్టినట్లు అయినా చలనం లేదు, కేవలం అమరావతి పేరుతో డబ్బులు దండుకోవడం , మంత్రులు సింగపూర్ లో షికార్లు చేయడం తప్ప ప్రజా సమస్యల పరిష్కారం పై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదుఅని,ఇకనైనా ఈ



ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజలు పడుతున్న బాధలను దృష్టి లో పెట్టుకొని డీజిల్ సమస్యను పరిష్కరించాలి అని లేకపోతే ప్రజల తరుపున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలియచేసారు.ఈకార్యక్రమం లో మాజీ మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప, రాష్ట్ర నూర్బాష ఛైర్మెన్ రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్,రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, కో ఆప్షన్ చంద్రమౌళి,మాజీ కౌన్సిలర్ లు పురుషోత్తం, నాగరాజు వైసీపీ నాయకులు నరసింహా రెడ్డి, వీరా రెడ్డి,కనక, కార్తీక్, ఈశ్వరయ్య,ఫైర్ రామకృష్ణ, గోపాల్ రెడ్డి,నాగరాజు, రవి ,అంజనప్ప,కృష్ణమూర్తి సంపత్ ,రాయుడు,కిరణ్, ప్రశాంత్, శ్రీరాములు, వీరయ్య, ఎల్లారెడ్డి, ఖలందర్, విజయ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ కొరతకు ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం

- ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా నెలకొన్న పెట్రోల్, డీజిల్ కొరతపై కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.ఈ సమస్యపై ఆయన ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ సెక్రటరీ నీరజ్ మిట్టల్‌ను కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంధన కొరతకు ప్రధాన కారణం ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కమిషనర్ జారీ చేసిన ఒక అనాలోచిత సర్క్యులర్ అని పేర్కొన్నారు.బల్క్ కమర్షియల్, డీజిల్ ధరలు లీటరుకు సుమారు 153 రూపాయలు ఉండగా, సాధారణ రిటైల్ అవుట్‌లెట్లలో 98 రూపాయలు మాత్రమే ఉందని,బల్క్ కొనుగోలుదారులు కూడా రిటైల్ బంకుల్లోనే డీజిల్ కొనుగోలు చేసేలా ప్రభుత్వం అనుమతించడం వల్ల ఈ కృత్రిమ కొరత ఏర్పడిందని ఆయన వివరించారు. బల్క్ బయర్స్ రిటైల్ బంకుల్లో ఇంధనం నింపుకోవడం వల్ల సాధారణ ప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని కేంద్ర సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్‌తో మాట్లాడారు.ఆ సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆదేశించారు.?ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సమస్యతో తమకు సంబంధం లేనట్లుగా ఆయిల్ కంపెనీలపై ఆగ్రహం వ్యక్తం చేయడం హాస్యాస్పదమని సమస్యకు అసలు మూలం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమేనని అవినాష్ రెడ్డి ధ్వజమెత్తారు. వచ్చే రెండు మూడు రోజుల్లో పరిస్థితి సాధారణ స్థితికి వస్తుందని కేంద్ర అధికారులు హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.



# గండి వీరాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం.

- కార్యక్రమంలో పాల్గొన్న పులివెందుల జనసేన ఇంచార్జ్ డాక్టర్. హరీష్.

చక్రాయపేట కదిలించే వార్త ఏప్రిల్ 28

పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రంలో కొలువైన శ్రీ వీరాంజనేయస్వామి వారి ఆలయ నూతన ధర్మకర్తల మండలి (పాలకమండలి) ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాలకమండలి చైర్మన్‌గా కల్లూరి వెంకటస్వామి గారితో పాటు మరో 10 మంది సభ్యులు భగవంతుని సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విశేష కార్యక్రమానికి హాజరైన పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్. హరీష్ పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మరియు వెంపల్లె జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు కలిసి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరి ముఖ్యంగా సురభి జనసేన నాయకులు పల్లా శ్రీనివాసులు కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని నూతన కార్యవర్గానికి పిలుపునిచ్చారు.ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నూతన పాలకమండలి అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు నూతన కార్యవర్గానికి వేదాశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కూటమి నాయకులు, జనసేన నాయకులు సుధీర్ రెడ్డి, శ్యామ్, దేవా, థామస్, ఎం. ఎం.ముక్తార్, లక్ష్మణ్,అంజి మొదలగు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.గండి వీరాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి సభ్యులు1.?కల్లూరి వెంకటస్వామి – టి.డి.పి.2.?పల్లా శ్రీనివాసులు – జన



సేన3.? కొర్రకుటి రామచంద్రారెడ్డి – బి.జె.పి.4.?బొజ్జ జయలక్ష్మి దేవి – టి.డి.పి.5.సింగం గణపతి రెడ్డి – టి.డి.పి.6.యెద్దుల రామతులసి – టి.డి.పి.7.గండికోట లావణ్య – టి.డి.పి.8. వరద పార్వతమ్మ – టి.డి.పి.9.కందాచారం జయశ్రీ – టి.డి.పి.10.సరస్వతి సతుపతి – టి.డి.పి.11.నాగులగల్ల సునీత – టి.డి.పి.

## భాగవత పఠనం విజయవంతం భక్తిశ్రద్ధలతో కలశ ప్రదర్శన






సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 28

సత్యసాయి జిల్లా మాత్ ఖాద్రి లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం లో మంగళవారం భాగవత సప్తహ పఠనం విజయ వంతం అయింది. లక్ష్మీనరసింహా స్వామి భాగవత భక్త సమాజం నిర్వ హానలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి సహకారం లతోవిజయ వంతంగా ముగిసింది.చివరి రోజు పఠనం అనంతరం మంత్ర పుష్పం తదుపరి మహిళలచే ఆలయం చుట్టూభక్తిశ్రద్ధల నడమ కలశ ప్రదర్శనం కనుల పండువుగా నిర్వ హించారు భాగవత భక్త సమాజం వారు పండితులకు ఘన సన్మానం చేసారు.ఈ కార్యక్రమం లో రాయల సీమ భాగవత భక్త సమాజం మీడియా కన్వీనర్ యాగంటి బాలకృష్ణారెడ్డి ఆలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీ ఓబులేసు సమాజం అధ్యక్షులు ఉమామహేశ్వరి మద్దన్న గారిపల్లి ఆంజనేయులు పందళ కుంట పుల్లారెడ్డి ముని రామిరెడ్డి లక్ష్మీరెడ్డి రామమోహన్ రెడ్డి ముదిగుబ్బ మాధవీలత తదితరులు పాల్గొనారు

## ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టు హత్య దారుణం

- ఈ హత్య వెనుక ఎంతవారు ఉన్నా ఉపేక్షించకూడదు.
- హత్యకు పాల్పడిన దుండగులను నడిరోడ్డుపై ఎన్కౌంటర్ చేయాలి
- దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

చిత్తూరు జిల్లా వీకోటలో ఆంధ్రజ్యోతి విలేఖరిగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఉదయాన్నే వాకింగ్ వెళ్తే ఆయనను మారునాయుధాలతో నరికిచంపడం దారుణమని, విలేకరిని నరికి చంపిన వ్యక్తిని పోలీసులు ఎన్కౌంటర్ చేయాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన తనకార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూప్రజల కోసం పాటుపడుతూ ప్రభుత్వం ప్రజల మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులను హత్య చేయడం దారుణం అన్నారు. వాస్తవాలను వెలుగులోకి తేవడం ప్రజల పక్షాన నిలబడడం, రాత్రనక పగలనక, రౌడీలు దేశద్రోహులు స్మగ్లర్లు, వారి చేసే విధ్వంశాలను, ఎండగడుతూ ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు అందజేస్తూ,రహస్యంగా వారి కదలికలపై నిషిత అన్వేషణ చేస్తూ ఎంతోమంది ప్రాణాలను అర్పించారు అన్నారు. అయినా బెదిరింపులకు బెదరక గొంతుపై కత్తి పెట్టినా కూడా అధరక, బెదరక ధైర్యంగా పోరాడే ఏకైక వ్యక్తి జర్నలిస్ట్ అన్నారు. హత్యచేసిన వారిని వెంటనే పోలీసులు అరెస్టు చేసి ఎన్కౌంటర్ చేయాలని ఆయన అన్నారు. జర్నలిస్ట్ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేసియా కింద 50 లక్షలు ఇస్తూ వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.

# వైఎస్ భాస్కర్ రెడ్డికి ఊరట

- తెలంగాణ హైకోర్టు ‘ప్రీ బెయిల్’ మంజూరు



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 28

ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది.గత కొంతకాలంగా ఉన్న నిబంధనలను సడలిస్తూ తెలంగాణ హైకోర్టు ఆయనకు ‘ఫ్రీ బెయిల్’ మంజూరు చేసింది.ఈ నిర్ణయంతో వైసీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో హైదరాబాద్ దాటి ఏపీకి వెళ్లకూడదనే కఠిన నిబంధనలతో కూడిన బెయిల్‌ను హైకోర్టు ఇచ్చింది. తాజాగా ఆ నిబంధనలను తొలగిస్తూ,ఆయన ఎక్కడికైనా వెళ్లేందుకు వీలుగా కోర్టు అనుమతించింది. ఈ కేసులో సీబీఐ విచారణ దాదాపు పూర్తయిందని, ఇప్పటికే పూర్తిస్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన నేపథ్యంలో ఇకపై షరతుల కొనసాగింపు అవసరం లేదని న్యాయస్థానం భావించింది.కోర్టు తీర్పు వెలువడగానే “న్యాయమే గెలిచిందని” పేర్కొంటూ పులివెందుల సహా పలు ప్రాంతాల్లో వైసీపీ కార్యకర్తలు,నేతలు సంబరాలు జరుపుకున్నారు.విచారణకు సహకరిస్తూనే, ఇకపై వైఎస్ భాస్కర్ రెడ్డి తన సొంత ప్రాంతాలకు వెళ్లేందుకు మార్గం సుగమమైంది. న్యాయస్థానం విధించిన తాజా ఉత్తర్వులతో ఆయన కుటుంబ సభ్యులు మరియు మద్దతుదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ వృషభలేశ్వర దేవస్థాన అభివృద్ధికి దోహదపడండి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28 వేంపల్లెలో శ్రీ వృషభలేశ్వర దేవస్థానం కు చేయవలసిన వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం దేవస్థాన చైర్మన్ మంగళవారం దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ను తిరుపతి నందు వారి కార్యాలయంలో కలిసి తెలియజేయడం జరిగిందన్నారు. అందుకు రీజినల్ జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ దేవస్థానం షాపింగ్ గదుల లైసెన్స్ దారుల నుండి బకాయిలు మొత్తం వెంటనే వసూలు చేయవలసిందిగా, బకాయి చెల్లించిన వారికి నోటీసులు జారీ చేసి చెల్లించని వారిని కాళీ చేయించి టెండర్ పిరవాల్సిందిగా ఆదేశించడం జరిగింది అన్నారు. అదేవిధంగా దేవస్థానం నందు పరిచారికలు, భజంత్రీలు,వాచ్మెన్ సిబ్బంది కొరత ఉన్నందున సదరు సిబ్బంది ఏర్పాట్లు నియమిచ్చుకొనుటకు ఉత్తర్వులు మంజూరు చేయవలసిందిగా కోరడమైనది అన్నారు. అలాగే ఆంజనేయ స్వామి దేవస్థానం నందు మే 10 నుండి 12 వరకు మూడు రోజుల పాటు జరుగు హనుమాన్ జయంతి ఉత్సవాల కు అత్యంత వైభవంగా నిర్వహించుటకు అనుమతులు మంజూరు చేయవలసిందిగా కోరడమైనది అన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పీవీ రమణ, అర్చకుడు హరి ప్రవీణ్,కార్య నిర్వహణ అధికారి కే,సుభాష్ పాల్గొన్నారు.

# గండి వీరాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం.

## - ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న బీటెక్ రవి.

**వేంపల్లె వదిలించే వార్త ఏప్రిల్ 28** పవిత్ర పుణ్యక్షేత్రమైన గండి క్షేత్రంలో కొలువైన శ్రీ వీరాంజనేయస్వామి వారి ఆలయ నూతన ధర్మకర్తల మండలి (పాలకమండలి) ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాలకమండలి చైర్మన్‌గా కల్లూరి వెంకటస్వామి తో పాటు మరో 10 మంది సభ్యులు భగవంతుని సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విశేష కార్యక్రమానికి హాజరైన పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మరియు వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి తో కలిసి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ మరియు సభ్యులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని నూతన కార్యవర్గానికి పిలుపునిచ్చారు.ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నూతన పాలకమండలి అంకితభావంతో కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు నూతన కార్యవర్గానికి వేదాశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. గండి వీరాంజనేయస్వామి ఆలయ నూతన పాలకమండలి సభ్యులు1. కల్లూరి వెంకటస్వామి - టి.డి.పి.2. పల్లా శ్రీనివాసులు - జనసేన3. కొర్రకుటి రామచంద్రారెడ్డి - బి.జె.పి.4. బొజ్జ



జయ లక్ష్మి దేవి - టి.డి.పి.5.?సింగం గణపతిరెడ్డి - టి.డి.పి.6. యెద్దుల రామతులసి - టి.డి.పి.7. గండికోట లావణ్య - టి.డి.పి.8. వరద పార్వతమ్మ - టి.డి.పి.9. కందాచారం జయశ్రీ - టి.డి.పి.10.సరస్వతి సతుపతి - టి.డి.పి.11.నాగులగల్ల సునీత - టి.డి.పి.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 28 ఏప్రిల్**

తిరుపతిలో నగరంలోని ప్రజల నుండి వచ్చిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో వచ్చిన పిర్యాదుల మేరకు మంగళవారం ఎల్ఐసి రోడ్డు, ఆఫీసర్స్ క్లబ్ , బాలాజీ కాలనీ, పోలీస్ క్వార్టర్స్, హమీద్ నగర్ తదితర ప్రాంతాలను అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పరిశీలించి, అనంతరం అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ సమీపంలోని అన్న కాంటీన్లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ఆయా విభాగాల అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని తెలిపారు. జనన గణన, స్వీయ గణన ను వేగవంతం చేయాలని ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్శులను ఆదేశించారు. వార్డు పర్యటన, సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, ఏసిపి పార్వతి ప్రియ, డి.ఈ మధు ,శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.



# ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 28 ఏప్రిల్**

తిరుపతి రూరల్ లో రేణిగుంట,జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, సి డబ్ల్యూ సి గోదామును మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు.ఈ కార్యక్రమం లో శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి మరియుబియూ +చీూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భరత్ నాయక్, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ వై రమేష్ బాబు, రేణిగుంట తహసిల్దార్ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గంగ జాతరకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేద్దాం.

## - ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 28 ఏప్రిల్**

తిరుపతి నగరంలో నిర్వహించనున్న తాతయ్యగుంట గంగజాతరకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేసి, విజయవంతం చేయాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. గంగజాతర ఏర్పాట్లపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో ఇంచార్జి కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గంగ జాతర లో ఎవరికీ కేటాయించిన విధులను వారు చక్కగా నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలతో పాటు, నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా పలు ప్రాంతాల్లో త్రాగునీరు సౌకర్యం, మజ్జిగ పంపిణీ చేయాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులతో కలసి సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాలు ఎక్కడపడితే అక్కడ ఉంచకుండా పోలీస్ అధికారులతో కలసి పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో వచ్చిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్




డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, అర్బన్ తహసీల్దార్ సుధాకర్, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ హైస్కూల్ పాత భవనాన్ని పరిశీలించిన టిటిడి జేఈవో డా. ఎ.శరత్

**తిరుపతి కదిలించే వార్త 28 ఏప్రిల్**

తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్ పాత భవనాన్ని టిటిడి జేఈవో వైద్యం, విద్య డా. ఎ. శరత్ మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ భవనంలో 2006 సంవత్సరం వరకు ఎస్వీ హైస్కూల్ నిర్వహించబడింది. అనంతరం 2010లో ఈ భవనాన్ని పోలీస్ శాఖకు అప్పగించారు. ఇటీవల జిల్లా ఎస్పీ కార్యాలయం కొత్త భవనానికి మారినప్పటికీ, ప్రస్తుతం ఈ భవనంలో పోలీస్ క్యాంటీన్, పోలీస్ సంక్షేమ శాఖ కొనసాగుతున్నాయి.ఇటీవల కొందరు భక్తులు టిటిడి ఈవో ఎం. రవిచంద్రకు ఈ భవనంపై ఫిర్యాదు చేయడంతో, దాదాపు 150 ఏళ్ల చరిత్ర గల ఈ భవనాన్ని టిటిడి తిరిగి స్వాధీనం చేసుకుని హైస్కూల్‌ను పునఃప్రారంభించాలనే సూచనలు వచ్చాయి. ఈ నేపథ్యంలో భవనాన్ని పరిశీలించాలని జేఈవోకు ఆదేశాలు ఇచ్చారు.దీనిపై స్పందించిన జేఈవో భవనాన్ని పరిశీలించి, పోలీస్ శాఖ నుండి వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అలాగే భవనాన్ని పరిశుభ్రంగా ఉంచడం, మరమ్మత్తులు చేపట్టడం, పచ్చదనం పెంపు, పెయింటింగ్, గదుల అభివృద్ధి వంటి అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎస్టేట్ అధికారి శ్రీమతి సువర్ణమ్మ, డీఈవో శ్రీ వెంకటసునీల్, ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తిరుచానూరులో అన్నప్రసాద కేంద్రాన్ని పరిశీలించిన టిటిడి ఈవో

**తిరుపతి రూరల్ కదిలించే వార్త 28 ఏప్రిల్**

తిరుపతి రూరల్ లోతిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్‌లో ఉన్న వేంకటేశ్వర నిత్య అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఈవో అన్నప్రసాద వితరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలిస్తూ భక్తులతో నేరుగా మాట్లాడారు. అన్నప్రసాదాల నాణ్యత, సమయపాలన, సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.


వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, తాగునీరు, రాత్రి వరకు వితరణ సమయాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు సేకరించారు. అనంతరం అన్నప్రసాద భవనంలోని స్టోర్‌రూమ్, కోల్డ్ స్టోరేజ్, వంటగది, పరిశుభ్రతను పరిశీలించి కూర గాయలు, ఆకుకూరల నిల్వలపై సమీక్షించారు.

అదేవిధంగా, ఉపయోగంలో లేని ఫర్నిచర్, పనికిరాని యంత్రాలు, ఇనుము వ్యర్థాలను త్వరితగతిన డిస్పోజ్ చేసేలా నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సిబ్బందికి జీతభత్యాలు సకాలంలో అందుతున్నాయా, ఎలాంటి కోతలు ఉన్నాయా అనే అంశాలపై కూడా విచారణ జరిపారు.ఈ కార్యక్రమంలో సివిఎస్వో శ్రీ కే.వి. మురళీకృష్ణ, అన్నప్రసాద కేంద్రం అధికారి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రేపు మాజీమంత్రి అంబటి రాంబాబు రాక.


వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28



బుధవారం మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు వేంపల్లె కు రానున్నారు. రాత్రికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి స్వగృహంలో బస చేయనున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు వేంపల్లె నుండి ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాటును చేరుకుంటారు. ఘాటు వద్ద దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పిస్తారు. అనంతరం 10 గంటలకు బయలుదేరి వేంపల్లె పోలీస్ స్టేషన్ ను చేరుకొని విచారణలో పాల్గొంటారనీ వైఎస్ఆర్సిపి వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం భోజనం తర్వాత పులివెందులకు బయలుదేరి అక్కడ పోలీస్ స్టేషన్లో విచారణలో పాల్గొంటారు. సాయంత్రం పులివెందులలో బయలుదేరి కడపకు చేరుకొని రాత్రి బస చేస్తారు. ఆయన పర్యటన ను వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని వేంపల్లె జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తెలిపారు.

# ఆంధ్రజ్యోతి విలేకరిని హత్య చేసిన నిందితులను శిక్షించాలి.

## - సిఐకు జర్నలిస్టులు వినతి పత్రం.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 28

చిత్తూరు జిల్లాలోని వి. కోట మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి జగన్ మోహన్ రెడ్డిని కిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వేంపల్లె జర్నలిస్టులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్ లో సిఐ నర్సింహులు, ఎస్ఐ తిరుపాల్ నాయక్ లకు వేంపల్లె జర్నలిస్టులు తరపున నిందితులను కఠినంగా శిక్షించాలని వినతి పత్రం అందజేశారు. ఆంధ్రజ్యోతి విలేకరి జగన్ మోహన్ రెడ్డి వాకింగ్‌కు వెళ్లిన సమయంలో నిందితులు వెంటాడి కత్తులతో దారుణంగా నరికి హత్య చేయడం అమానుషమని తెలిపారు. కత్తులతో దాడి చేయడంతో ప్రాణాలు కాపాడుకోలేని దుస్థితిలో విలేకరులు ఉన్నారని చెప్పారు. ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొని రావాలని జర్నలిస్టులు కోరారు. నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు ఎన్‌కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. సమాజంలో జరిగే అ అన్యాయాలను ఎత్తి చూపే జర్నలిస్టులపై దాడులు జరపడం దురదృష్టకరమని చెప్పారు. హత్యకు గురైన జర్నలిస్టు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విలేకరిని హత్య చేయడం చాలా బాధకరమని సిఐ నర్సింహులు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిఐ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వేంపల్లె జర్నలిస్టులు, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతాంగానికి మొబైల్ వాహనాల ద్వారా డీజిల్ అందించాలి......

## - కౌలు రైతు సంగం స్టేట్ కౌన్సిల్ సభ్యులు వై. వి. సుదర్శన్ రెడ్డి డిమాండ్......

కడప ఏప్రిల్ 28 కదిలించే వార్త



రబీ సీజన్ ముగింపు దశకు చేరుకుని, పంట చేతికొచ్చే తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న డీజిల్ కొరతపై ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. కోతలు, నూర్పిళ్లు, రవాణా పనులతో రైతన్నలు బిజీగా ఉన్న సమయంలో డీజిల్ నిల్వలు మాయమవ్వడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్టని,పంట కోతకు వేళాలలో డీజిల్ కొరత ఏర్పడటానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై. వి. సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. కోత యంత్రాలు, ట్రాక్టర్లకు డీజిల్ దొరకక పొలాల్లోనే పంట నిలిచి పోయే పరిస్థితి దాపురించిందన్నారు.రాష్ట్రంలో 4515 బంకులు ఉంటే సగానిక పైగా మూత పడ్డాయని వాటిలో సగం ఈ రోజు నాటికి కూడా తెరుచుకోలేదన్నారు. గత వారం రోజులుగా రాష్ట్రంలోని మెజారిటీ పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులతో దర్శనమిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నేతలు విదేశీ యాత్ర చేయడం దుర్మార్గమన్నారు.”రోమ్ నగరం తగలబడతుంటే నిరో చక్రవర్తి ఫిడేల్ వాయించకునట్లు” చందంగా కూటమి నేతలు ఉన్నారన్నారు.డీజిల్ అందుబాటులో లేక క్షేత్రస్థాయిలో రైతులు అల్లాడుతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్న “విజన్” ఎక్కడికి పోయిందని అన్నారు.కష్టకాలంలో ఆదుకోవాలిసిన వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయమే లేని దేశంలో సాగు పాఠాలు నేర్చుకోవడానికి సింగపూర్ వెళ్ళడం బాధాకారం అన్నారు, ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ సంక్షోభం తలెత్తిందన్నారు. యుద్ధప్రాతిపదికన వ్యవసాయ అవసరాలను ప్రాధాన్యతగా గుర్తించి, వెంటనే అన్ని జిల్లాలకు సరిపడా డీజిల్ నిల్వలను పంపాలని, మొబైల్ డిస్పెన్సింగ్ ద్వారా పంట కోతలు జరుగుతున్న ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా మొబైల్ డీజిల్ వాహనాలను ఏర్పాటు చేయాలనివారు డిమాండ్ చేశారు.బ్లాక్ మార్కెట్‌పై నిఘా తక్షణమే ఏర్పాటు చేయాలని,కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.”రెక్కలు ముక్కలు చేసుకుని పండించిన పంటను ఇంటికి చేర్చుకోవడానికి కూడా డీజిల్ లేక రైతులు రోడ్లపై పడిగాపులు కాయడం బాధాకరమనన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రైతాంగం తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అంబేద్కర్ కొందరివాడు కాదు అంబేద్కర్ అందరివాడు.



కడప ఏప్రిల్ 28 కదిలించే వార్త భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అంటూ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్, బిజెపి జిల్లా ఎస్సి మోర్చ అధ్యక్షుడు డాక్టర్ పుటిక వెంకటరమణ ఆధ్వర్యంలో కడప ఆర్ట్స్ గ్రౌండ్ లో విలేకరుల సమావేశంలో తెలిపారు. మంగళవారంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవాలను కడప ఆర్ట్స్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహిస్తున్నామని , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్టు సబ్కా సార్ సబ్క వికాస్ . రాజకీయ పొలాలు దేశ ప్రజలందరికీ అందాల అన్నట్టు కళాకారులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాయలసీమ ప్రాంత నలుమూలల నుంచి 40 దాకా చెక్కభజన కోలాటం గ్రూపులు పాల్గొంటాయి. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడు పివిఆర్ మాధవ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కమల్ అమృత్ వాణి-114 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం వ్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచుతుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సంబంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# క్రెడిట్ కార్డు బిల్లును ఈఎంఐలోకి మారుస్తున్నారా..? లాభ, నష్టాలు ఇవే..




క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేక చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. అలాంటివారు బిల్లును ఈఎంఐ రూపంలోకి మారుస్తారు. ఇలా మార్చడం వల్ల బిల్లు తగ్గుతుందని, వాయిదాల రూపంలో కట్టవచ్చని అనుకుంటారు. ఇలా చేయడం వల్ల లాభ, నష్టాలు ఏంటి? అనే వివరాలు చూద్దాం.ఈ మధ్య అందరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. క్రెడిట్ కార్డ్ లేనివారంటూ ఎవరూ కనిపించడం లేదు. ఉద్యోగులు, వ్యాపారవేత్తలు అనే సంబంధం లేకుండా సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతీఒక్కరూ క్రెడిట్ కార్డ్ వాడుతున్నారు. అంతలా క్రెడిట్ కార్డ్ వినియోగం అనేది పెరిగిపోయింది. బ్యాంకులు కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు క్రెడిట్ కార్డులను తెగ జారీ చేస్తున్నాయి. కస్టమర్లకు ఫోన్ చేసి మరీ క్రెడిట్ కార్డు తీసుకుంటే అనేక డిస్కౌంట్స్ ఇస్తామంటూ ఆఫర్లు మీద ఆఫర్లు ఇస్తున్నాయి. ఈ ఆఫర్లకు ఆశపడి క్రెడిట్ కార్డు తీసుకునేవారు కూడా ఉన్నారు. అయితే క్రెడిట్ కార్డువాడేవారు చాలామంది బిల్లు కట్టలేక.. ఆ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకుంటారు. ఇలా మార్చుకోవడం వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి..? బిల్లును ఈఎంఐ రూపంలో కి మార్చుకోవడం వల్ల సిబిల్ స్కోర్ ఎఫెక్ట్ అవుతుందా అనే విషయాలు చూద్దాం.


### సిబిల్ స్కోర్ పెరిగే అవకాశం

బిల్లును ఈఎంఐగా మార్చుకున్నప్పుడు.. టైమ్ ప్రకారం ఈఎంఐ చెల్లించాలి. ఇలాంటి సమయంలో మీ సిబిల్ స్కోర్ పెరుగుతుంది. అంతేకాకుండా క్రెడిట్ యుటిలైజేషన్ రేషియా పెరగకుండా చూసుకోవాలి. ఈ రేషియా 30 శాతంగా ఉంటుంది. దీనిని మించి మీరు ఖర్చు చేస్తే సిబిల్ స్కోర్ పడిపోతుంది. ఇక మీరు ఈఎంఐగా మార్చుకోవడం వల్ల బిల్లు చెల్లించాల్సిన సమయం కూడా పెరుగుతుంది.

### నష్టాలు ఇవే

బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకున్నందుకు ప్రాజెసింగ్ ఫీజ్, జీఎస్టీతో పాటు ఇతర ఫీజులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఛార్జీలను మీ క్రెడిట్ కార్డు నుంచే బ్యాంకులు తీసుకుంటాయి. ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే లేట్ ఫీజులు భారీగా ఉంటాయి. వీటిని గమనించుకుని క్రెడిట్ కార్డ్ బిల్లును ఈఎంఐ రూపంలోకి మార్చుకోవాలి. అవగాహన లేకుండా మార్చుకుంటే మీకే నష్టం జరుగుతుంది.

# గుడ్ న్యూస్.. త్వరలో కూత పెట్టనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు.. డేట్ ఫిక్స్..



వందే భారత్ రైళ్లు ఇండియాలో విజయవంతం కావడం, ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో స్లీపర్ రైళ్లను కూడా తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. వీటి తయారీ వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. ఆ వివరాలు ఏంటో చూద్దాం.వందే భారత్ రైళ్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా ప్రధాన నగరాలన్నింటికీ ఈ సేవలను కేంద్రం ప్రవేశపెట్టింది. వందే భారత్ రైళ్ల రాకతో లగ్జరీతో పాటు వేగంగా ప్రయాణం చేయగలిగే సదుపాయం ప్రజలుకు అందుబాటులోకి వచ్చింది. అయితే ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ ట్రైన్లలో ఛైర్ కార్, నార్మల్ సిట్టింగ్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. స్లీపర్ క్లాస్ ప్రస్తుతం సర్వీసులు అందిస్తున్న వందే భారత్ ట్రైన్లలో అందుబాటులో లేదు. అయతే త్వరలో స్లీపర్ క్లాస్ ట్రైన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి.ఈ డిసెంబర్‌లో వందే భారత్ స్లీపర్ రైళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ క్లారిటీ ఇచ్చారు.

మొదటి ప్రొటోటైప్ స్లీపర్ రైళ్లల్లో కొన్ని సమస్యలు గుర్తించగా.. వాటిల్లో మార్పులు చేస్తున్నారు. వీటి సరిచేసిన తర్వాత మెరుగైన నాణ్యతతో స్లీపర్ రైళ్లు రాబోతున్నట్లు ఆయన చెప్పారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యం, అత్యంత ప్రమాణాలతో కూడిన ప్రయాణం అందించేందుకు ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా లేకుండా తీర్చిదిద్దుతున్నట్లు స్పష్టం చేశారు. కొత్త వందే భారత్ స్లీపర్ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. 11 ఏసీ 3 టైర్, 4 ఏసీ 2 టైర్, ఒకటి ఏసీ ఫస్ట్ క్లాస్ ఉంటాయి. ఇంటిగ్రేటెడ్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్, విజువల్ డిస్‌ప్లే, కెమెరాలు, మాడ్యులర్ కిచెన్, నైట్ లైటింగ్ వంటి అత్యాధునిక కెమెరాలతో స్లీపర్ రైళ్లు త్వరలో పరుగులు తీయనున్నాయి. ఇక బయో వాక్యూమ్ టాయిలెట్లు, బేబీ కేర్, హాట్ వాటర్ షవర్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. ఇక రీడింగ్ లైట్స్, పవర్ ఛార్జింగ్ పాయింట్లు, ఆటోమేటిక్ డోరింగ్ సిస్టం, ఎమర్జెన్సీ కమ్యూనికేషన్, ప్రతీ కోచ్‌లో సీసీటీవీ కెమెరా, రిజనరేటివ్ బ్రేకింగ్ సిస్టం వంటివి ఉండనున్నాయి.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా బుగ్గోత్సవం






**తిరుపతి కదిలించే వార్త 28 ఏప్రిల్** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మంగళవారం బుగ్గోత్సవం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవంలో మొదటిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి విశ్వరూప దర్శనం కల్పించారు. అనంతరం శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని బుగ్గ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని వేంచేపు చేశారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీ మహాలక్ష్మీగ అమ్మవారి మండపంలో ఉభయనాంచారులతో కలసి శ్రీవారి ఊంజలసేవ, ఆస్థానం,ఛ అనంతరం బుగ్గ వద్ద ఊరేగి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనంజయ, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న భారత ఉప రాష్ట్రపతి

**- భారత ఉప రాష్ట్రపతి గౌ॥ సి.పి. రాధాకృష్ణన్**





**తిరుమల కదిలించే వార్త 28 ఏప్రిల్**

తిరుమలలో మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారుఆలయం వద్దకు ఉపరాష్ట్రపతి చేరుకోగానే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి తో బాటు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సి వి ఎస్ ఓ శ్రీ మురళీకృష్ణలు ఆయనను సాదరంగా ఆహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు.అనంతరం ధ్వజ స్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారుఆ తర్వాత వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకు న్నారు అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. భారత ఉపరాష్ట్రపతికి టీటీడీ ఛైర్మన్ మరియు ఈవో స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు.శ్రీ బేడీ ఆంజనేయ దర్శనం:భారత ఉపరాష్ట్రపతి శ్రీ సిపి రాధాకృష్ణన్ శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారిని కూడా దర్శించుకున్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల్లోరాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ హరిజవహర్లాల్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, టిటిడి బోర్డు సభ్యులు శ్రీ రామమూర్తి, శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీ జంగా కృష్ణమూర్తి, పలువురు రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?






రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.

బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి 2.25 మిలియన్ డాలర్ల లాభం పొందారు. ఈ డబ్బుతో రెండు సర్జరీ కేంద్రాలు, ఒక బిల్‌బోర్డ్ వ్యాపారంలో పెట్టుబడి పెడుతున్నారు. నగదు ప్రవాహాన్ని పెంచుకోవడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో తిరిగి బిట్‌కాయిన్ కొనుగోలు చేస్తానని కియోసాకి వెల్లడించారు.బిట్ కాయిన్స్ అమ్మి రూ.20 కోట్లు సంపాదించిన కియోసాకి! ఈ డబ్బును ఎక్కడ పెట్టుబడి పెడుతున్నారో తెలుసా?రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి తన బిట్ కాయిన్ పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు. అంటే గతంలో కొన్న బిట్ కాయిన్లు తాజాగా అమ్మేశారు. బిట్‌కాయిన్ పెట్టుబడులను విక్రయించి సుమారు 2.25 మిలియన్ డాలర్లు (సుమారు రూ.20.16 కోట్లు) పొందారు. అయితే ఇంత డబ్బును ఆయన మళ్లీ ఎక్కడ పెట్టుబడి పెడతాడనే దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఆ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్‌లో తెలిపారు.కొన్నేళ్ల క్రితం కేవలం 6 వేల డాలర్ల(సుమారు రూ.5 లక్షలు)తో బిట్ కాయిన్స్ కొనుగోలు చేశారు. ఒక రకంగా రూ.5 లక్షలు బిట్ కాయిన్స్‌లో పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు వాటిని అమ్మి రూ.20.16 కోట్లు పొందారు. భారీ లాభాన్ని అందుకున్నారు. ఈ విక్రయం గురించి చెబుతూ.. నగదు ప్రవాహాన్ని సృష్టించాలి, ఆ నగదు ప్రవాహాన్ని ఉపయోగించి కొత్త ఆస్తులను కొనుగోలు చేయాలని అని కియోసాకి తెలిపారు.బిట్‌కాయిన్ అమ్మకం ద్వారా తనకు వచ్చిన డబ్బును రెండు రంగాలలో పెట్టుబడి పెట్టనున్నట్లు కియోసాకి వెల్లడించారు. రెండు సర్జరీ కేంద్రాలను కొనుగోలు చేయడం, బిల్‌బోర్డ్ వ్యాపారం. ఈ పెట్టుబడి వచ్చే ఫిబ్రవరి నుండి నెలకు దాదాపు 27,500 డాలర్లు పన్ను లేకుండా సంపాదిస్తుందని ఆయన అంచనా వేశారు. ఈ కొత్త ఆదాయాన్ని తన మునుపటి రియల్ ఎస్టేట్ ఆదాయాలకు జోడించినప్పుడు, తన మొత్తం నెలవారీ నగదు ప్రవాహం నెలకు లక్షల డాలర్లకు చేరుకుంటుందని ఆయన అన్నారు.తన పోస్ట్‌లో బిట్‌కాయిన్ పట్ల తనకు నేటికీ అంతే నమ్మకం ఉందని పేర్కొన్నారు. తన కొత్త ఆదాయంతో మళ్ళీ బిట్‌కాయిన్ కొనడం ప్రారంభిస్తానని ఆయన అన్నారు. రాబర్ట్ కియోసాకి తన పోస్ట్‌లో పెట్టుబడి నుండి ఆదాయాన్ని సృష్టించడం, ఆ ఆదాయాన్ని ఉపయోగించి మరిన్ని ఆస్తులను కొనుగోలు చేయడం వంటి విలువైన విషయాన్ని వెల్లడించారు.

# పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు!

విదేశాల నుంచి వచ్చిన ఓ వృద్ధ దంపతులు వర్చువల్ అరెస్ట్ స్కామ్‌కు గురై రూ.1.4 కోట్లు కోల్పోయారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమని నమ్మించి, పిల్లల ప్రైవేట్ వీడియోలు, మనీలాండరింగ్ ఆరోపణలతో బెదిరించారు. కేరళలో జరిగిన ఈ భారీ సైబర్ మోసంలో, బాధితులను బెయిల్ కోసం డబ్బులు బదిలీ చేయాలని బలవంతం చేశారు. పిల్లల ప్రైవేట్ వీడియోలంటూ భయపెట్టి.. వృద్ధ దంపతుల నుంచి రూ.1.40 కోట్లు కాజేశారు! విదేశాల నుంచి వయసు మళ్లిన భార్యాభర్తలు ఇటీవలె ఇండియాకు వచ్చారు. వారు వచ్చిన కొన్ని రోజులకే వారికి ఓ ఫోన్ కాల్ వచ్చింది. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామంటూ.. మీ పిల్లల ప్రైవేట్ వీడియోలు ఉన్నాయని, అలాగే మీ భార్య పేరుతో రిజిస్టర్ అయిన ఓ ఫోన్ నంబర్‌తో సైబర్ క్రైమ్ జరుగుతుందంటూ భయపెట్టారు. దీంతో హడలిపోయిన ఆ వృద్ధ దంపతులకు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. తమకు ఫోన్ చేసిన వాళ్లు ఏం చెబితే అది చేసుకుంటూ పోయారు. అలా ఏకంగా రూ.1.4 కోట్లు నష్టపోయారు.ఈ మోసం కేరళలోని కేరళలోని పతనంతిట్టలో చోటు చేసుకుంది. వర్చువల్ అరెస్ట్ పేరుతో ఈ భారీ మోసం జరిగింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. మల్లపల్లిలోని కిజక్కేల్ హౌస్‌కు చెందిన డేవిడ్ పి.మాథ్యూ, అతని భార్య షిర్లీ ఇటీవలె అబుదాబి నుంచి వచ్చారు. ఈ క్రమంలోనే వారికి ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులం అంటూ మోసగాళ్ళు ఫోన్ చేశారు. మీ పిల్లల అశ్లీలత, మనీలాండరింగ్ వంటి తీవ్రమైన నేరాలలో పాల్గొన్నారని ఆరోపించారు.షిర్లీ పేరు మీద రిజిస్టర్ అయిన ఫోన్ నంబర్ ద్వారా అభ్యంతరకరమైన కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నారని, చెంబూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పి మోసగాళు ళ్ళ ఆ జంటను బెదిరించారు. వెంటనే బెయిల్ డబ్బును బదిలీ చేయకపోతే, అరెస్టు చేస్తామని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ కేసులో వారు ఇప్పుడు "వర్చువల్ అరెస్ట్"లో ఉన్నందున, ఎవరితోనూ మాట్లాడవద్దని నమ్మించారు. వ్యాపారవేత్త నరేష్ గోయల్ కు సంబంధించిన బ్యాంకు ఖాతా నుంచి షిర్లీ ఖాతా కింద రూ.20 లక్షలు బదిలీ అయ్యాయని, సీబీఐ, ఈడీ వారి లావాదేవీలను పర్యవేక్షిస్తున్నాయని మరో వ్యక్తి ఫిర్యాదు చేయడంతో వారి భయాన్ని మరింత పెంచింది. తమ పేరును క్లియర్ చేసుకోవడానికి చెల్లింపులు చేయడం ద్వారా సహకరించ కపోతే బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తామని బెదిరించారు. ఆరోపణలు, నిరంతర బెదిరింపులతో భయపడి ఆ జంట పలు దఫాలుగా రూ.90.50 లక్షలు, ఆ తర్వాత మరో రూ.50 లక్షలు మోసగాళ్ల అకౌంట్‌కు బదిలీ చేశారు.శుక్రవారం ఫెడరల్ బ్యాంక్ నుండి అదనంగా రూ.38 లక్షలు

# తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా

ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఇల్లు కట్టడం అనేది ఇప్పుడు ఒక మంచి ట్రెండ్ అవుతోంది. సాధారణ ఇటుకలతో పోలిస్తే వీటి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. సిమెంటు వాడకం తక్కువ ఈ ఇటుకలు ఒకదానికొకటి లాక్ అయ్యేలా ఉంటాయి కాబట్టి గోడలు కట్టేటప్పుడు వరుసల మధ్య సిమెంటు మిశ్రమం వాడాల్సిన అవసరం ఉండదు. కేవలం పునాది, పిల్లర్లు పైన బీమ్స్ దగ్గర మాత్రమే సిమెంటు వాడతారు.ప్లాస్టరింగ్ అవసరం లేదు ఈ ఇటుకలు చూడటానికి చాలా ఫినిషింగ్‌తో ఉంటాయి. కాబట్టి గోడలకు ప్లాస్టరింగ్ చేయకుండానే నేరుగా పెయింట్ వేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు బాగా తగ్గుతుంది. దీనికి సంబంధించి మేస్త్రి నాగేష్ లోకల్ 18తో మరికొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఇల్లు కట్టాలంటే ఇటుకలు తప్పకుండా ఉపయోగించాలి. అంతే కాదు ఇటుకలకు తోడుగా సిమెంట్, కాంక్రీట్ వాటిని గోడలు కట్టడం కోసం ఎక్కువగా ఉపయోగించాల్సి ఉంటుంది. కాని మారుతున్న కాలానికి అనుగూణంగా టెక్నాలజీని ఉపయోగించి ఖర్చు తక్కువతో ఇల్లు కట్టేందుకు ఇంటర్ లాక్ ఇటుకలు బెస్ట్ ఆప్షన్‌గా మారాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి వాసి నాగేష్ మాట్లాడుతూ ఈ ఇటుకలు ప్రస్తుతానికి చాలా గట్టిగానే ఉన్నాయని.. వర్షం, ఎండకు అన్నిటికి తట్టుకునే స్థాయిలో వీటిని తయారు చేస్తున్నట్లుగా వివరించారు. అయితే ఈ ఇంటర్లాక్ ఇటుకుల వల్ల మామూలుగా నిర్మించుకునే



ఇటుకల కంటే ఈ ఇటుకులతో నిర్మాణ సమయం ఆదా మామూలు ఇటుకలతో పోలిస్తే ఈ ఇటుకలతో గోడలు చాలా వేగంగా కట్టవచ్చు. ఖర్చు తగ్గుతుంది. ప్లాస్టరింగ్ సిమెంటు ఖర్చులు తగ్గడం వల్ల మొత్తం నిర్మాణ వ్యయంలో 20% నుండి 30% వరకు ఆదా అయ్యే అవకాశం ఉందంటున్నారు. 10 ఏళ్లలో ఎప్పుడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఇలా? ఉద్యోగుల్లో మళ్లీ కరోనా టైమ్‌లోని టెన్షన్, నిర్మలా సీతారామన్‌కు లేఖ! బ్రతికున్నప్పుడు అప్పులు.. చనిపోయాక కోటీశ్వరుడు.. మైఖేల్ జాక్సన్ చివరి రోజులు నరకం.. ఇప్పుడు ఆయన ఆస్తిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసా? 'మిర్చీ' సినిమా విలన్ గుర్తున్నాడా?.. ఆయన భార్య తెలుగులో తోపు హీరోయిన్.. పవన్ కళ్యాణ్‌తో డిజాస్టర్ సినిమా చేసింది..! బంగారంపై గోల్డ్ లోన్ తీసుకునే వారికి ఎగిరి గంతేసే భారీ శుభవార్త.. ఏటీఎంకు వెళ్లి 20 నిమిషాల్లోనే అకౌంట్‌లోకి డబ్బులు పొందండి! అంతే కాదు ఈ ఇటుకల తయారీలో వాడే పదార్థాల వల్ల ఇల్లు వేసవిలో చల్లగా ఉంటుంది. పర్యావరణ హితం వీటిని కాల్చాల్సిన అవసరం ఉండదు (ఎఅస్త్రష్ట్ర-జూతీవంంబతీవ ఎశీఎజూతీవంంఱశీఅ). కాబట్టి కాలుష్యం ఉండదు. అయితే గమనించవలసిన జాగ్రత్తలు ఏమిటంటే నిపుణులైన మేస్త్రీలు ఈ ఇటుకలతో ఇల్లు కట్టడం కొంచెం భిన్నంగా ఉంటుంది. కాబట్టి దీనిపై అవగాహన ఉన్న మేస్త్రీలనే ఎంచుకోవాలి.నాణ్యత పరీక్ష ఇటుకలు కొనేటప్పుడు అవి సరిగ్గా లాక్ అవుతున్నాయా లేదా వాటి గట్టిదనాన్ని (హ్లీవఅస్త్రష్ట్ర) సరిచూసుకోవాలి. మీరు ఒక అంతస్తు కంటే ఎక్కువ కట్టాలనుకుంటే తప్పనిసరిగా పిల్లర్లు బీమ్స్ (ఖీ్ఱుఎవం హ్లీబ్ఖబతీవ) వేయడం సురక్షితం అంటున్నారు అనంతపురం జిల్లాకు చెందిన తాపీ మేస్త్రి నాగేష్. ఇంటర్ లాక్ ఇటుకలతో ఇల్లు కట్టాలనుకునే వారికి ఏదైనా సందేహం, నాణ్యత ప్రమాణాల గురించి తెలిసుకోవాలని అనిపిస్తే తన ఫోన్ నంబర్ 8008790261కి కాల్ చేసి తెలుసుకోవచ్చని సూచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఇల్లు కట్టాలనుకుంటే.. ఇదే సరైన ఐడియా, ట్రెండ్ కూడా మరింత చదవండి

## మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం...



డిజిటల్ ప్రపంచంలో మహిళలకు కొత్త అవకాశాలు ఎలా తెరుచుకుంటున్నాయో చూపించే మంచి ఉదాహరణ వుమెనియా కార్యక్రమం. ఇది మహిళలు తమ ప్రతిభను పెద్ద మార్కెట్‌లో చూపించుకునే మార్గాన్ని సులభం చేస్తోంది. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు. మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అద్భుత అవకాశం... ఇప్పటికే 2.1 లక్షల మంది చేరారు వుమెనియా అనే ఇనిషియేటివ్ ద్వారా మహిళా ఎంట్రప్రెన్యూర్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీస్) తమ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలుదారులకు నేరుగా అమ్మగలుగుతున్నారు. ఇది జిఈఎం ప్లాట్‌ఫామ్ ద్వారా జరుగుతుంది. ఇందులో హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్, జ్యూట్, కాయిర్, హోమ్ డెకోర్, ఆఫీస్ ఫర్నిషింగ్స్ వంటి విభాగాలు ఉన్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2.1 లక్షల మహిళ ఎంఎస్ఈలు జిఈఎంలో నమోదు అయ్యి, 13.7 లక్షల ఆర్డర్లు సాధించారు. ప్రభుత్వ ఈ మార్కెట్‌ప్లేస్ (జిఈఎం) అనేది ఒక ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్. ఇందులో సెంట్రల్, స్టేట్ మినిస్ట్రీలు, డిపార్ట్‌మెంట్లు, ఆర్గనైజేషన్స్, పబ్లిక్ సెక్టార్ యూనిట్స్, పంచాయతీలు, కోఆపరేటివ్స్ తమ అవసరాల కోసం వస్తువులు, సేవలు కొనుగోలు చేస్తాయి. 2016లో "మినిమమ్ గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్" అనే విజన్‌తో ఇది ప్రారంభమైంది. ఇది పేపర్‌లెస్, క్యాష్‌లెస్, కాంటాక్ట్‌లెస్ విధానంలో పనిచేస్తుంది. దేశమంతటా ఉన్న విక్రేతల నుంచి నేరుగా కొనుగోలు చేయడం సులభమైంది. భారతదేశంలో పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఒక పెద్ద మార్కెట్. జిఈఎం ద్వారా డిజిటల్ కొనుగోళ్లు పెరగడంతో పారదర్శకత పెరిగింది.

## రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్!



రైలు ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్! ఏప్రిల్ 28 నుండి ఈ రైళ్లు బంద్.. మీ టికెట్ క్యాన్సిల్ అయిందేమో చూసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రైలు ప్రయాణికులకు చేదువార్త! విజయవాడ డివిజన్ పరిధిలోని రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే భారీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 28 నుండి మే 5 వరకు పలు కీలక రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారిక ప్రకటన విడుదల చేసింది. మీరు ఈ తేదీల్లో ప్రయాణం ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే ఏ రైళ్లు రద్దు అయ్యాయో, ఆ వివరాలేంటో ఇప్పుడే తెలుసుకోండి! ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ -- దువ్వాడ సెక్షన్‌లో రాయనపాడు యార్డ్ రీమోడలింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నాన్-ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా రైళ్ల రాకపోకలకు ఆటంకం కలగనుంది. ప్రయాణికుల భద్రత, రైల్వే వ్యవస్థ ఆధునీకరణలో భాగంగా ఈ పనులను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ట్రైన్స్, రైళ్లు, దక్షిణ మధ్య రైల్వేస్, రైల్వేస్, రైలు, ట్రైన్ క్యాన్సిల్ రద్దు చేసిన రైళ్లలో విజయవాడ నుండి సికింద్రాబాద్, గుంటూరు, భద్రాచలం వంటి ప్రధాన నగరాలకు వెళ్లే సర్వీసులు ఉన్నాయి.

## ఫ్లిప్‌కార్ట్ భారీ శుభవార్త.. కస్టమర్లకు రూ.10 లక్షల లోన్!





మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ యాప్ ఉందా? అయితే మీకు గుడ్ న్యూస్. మీరు ఏకంగా రూ. 10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలానో తెలుసుకోండి. మీరు లోన్ తీసుకోవాలని అనుకుంటున్నారా? అయితే గుడ్ న్యూస్. మీ ఫోన్‌లో ఫ్లిప్‌కార్ట్ ఉంటే చాలు.. ఏకంగా రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చు. ఎలా అని అనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు తెలుసుకోవాల్సిందే. ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ కేవలం వస్తువుల విక్రయానికే, ఆన్‌లైన్ షాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పుడు తన వినియోగదారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూడా సిద్ధమైంది. పలు ఫైనాన్స్ కంపెనీలతో కలిసి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలను (ావతీంశీఋశ్రీ ాశీఋఅం) అందిస్తోంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, యాప్ ద్వారానే ఈ రుణం పొందే వెసులుబాటు ఉండటం విశేషం. ఇక్కడ ఫ్లిప్‌కార్ట్ నేరుగా రుణాలు ఇవ్వదు. ఇది మీడియేటర్ మాత్రమే. ఫైనాన్స్ కంపెనీలు లేదా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోని సమాచారంప ప్రకారం.. ఈ పర్సనల్ లోన్ కేవలం నిమిషాల వ్యవధిలోనే ఆమోదం పొందుతుంది. అర్హత కలిగిన వినియోగదారులకు గరిష్టంగా రూ. 10 లక్షల వరకు లోన్ ఇచ్చేలా ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎటువంటి ఫిజికల్ డాక్యుమెంటేషన్ లేకుండా, పూర్తి డిజిటల్ ప్రక్రియ ద్వారా ఈ రుణాన్ని పొందవచ్చు. ఇది ముఖ్యంగా జీతం పొందే ఉద్యోగులకు , ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేవలను వాడుతున్న వారికి మంచి అవకాశం. ఫ్లిప్‌కార్ట్ నుంచి పర్సనల్ లోన్ ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ముందుగా ఫ్లిప్‌కార్ట్ యాప్‌లోకి వెళ్లాలి. అక్కడ కింద అకౌంట్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్షి. ఆ తర్వాత మీకు ఫైనాన్స్ ఆప్షన్స్ కనిపిస్తాయి. ఇందులో ప్రిఅప్రూవ్డ్ సూపర్ క్యాష్ బ్యాలెన్స్ అనే ఆప్షన్ ఉంటుంది. దీనిపై క్లిక్ చేయాలి. ఇప్పుడు రూ.10 లక్షల వరకు లోన్ పొందొచ్చనే ఆప్షన్ మీకు కనిపిస్తుంది. ఇందులో మీరు మూడు స్టెప్‌లు పూర్తి చేయాల్సి ఉంటుంది. మొదటగా మీ వివరాలను అందించాల్సి ఉంటుంది. పేరు, పాన్ కార్డు వంటి వివరాలు ఇవ్వాలి. తర్వాత మీ లోన్ అర్హత అనేది తెలుస్తుంది. మీకు ఎలిజిబిలిటీ ఉంటే.. ఎంత వరకు లోన్ పొందొచ్చో మీకు కనిపిస్తుంది. లేదంటే లేదు. మీకు అర్హత వస్తే.. ఎంత మొత్తం లోన్ పొందాలని అనుకుంటున్నారో.. సెలెక్ట్ చేసుకోవాలి. తర్వాత ప్రొసీడ్ కొట్టాలి. ఇప్పుడు మీకు ఈఎంఐ ఆప్షన్లు కనిపిస్తాయి. మీకు నచ్చిన టెన్యూర్, ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. తర్వాత ఓకే చేయాలి. 5/7

**డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్**

ఇక చివరి స్టెప్. ఇక్కడ మీరు లోన్ ఈఎంఐ ఆటోమెటిక్‌గా కట్ అవ్వడానికి మీ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ చేసుకునేందుకు ఫైనాన్స్ కంపెనీకి అనుమతి ఇవ్వాలి. డెబిట్ కార్డు అవసరం అవుతుంది. ఈ ప్రాసెస్ పూర్తి చేస్తే తర్వాత మీ అకౌంట్‌లోకి డబ్బులు జమ అవుతాయి. ఇలా మీరు సులభంగానే లోన్ పొందొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ రుణ రేట్ల విషయానికి వస్తే, ఫ్లిప్‌కార్ట్ లోన్లపై వడ్డీ సుమారు 9.99 శాతం నుండి ప్రారంభమవుతుంది. మీ క్రెడిట్ హిస్టరీ , ఆదాయాన్ని బట్టి ఈ రుణ రేటు 22 శాతం వరకు మారవచ్చు. లోన్ తిరిగి చెల్లించడానికి 7 నెలల వరకు గడువును (ఎవఅబతీవ) ఎంచుకోవచ్చు. దీనివల్ల నెలకు కట్టే ఈఎంఐ భారం కూడా తక్కువగా ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు కూడా లోన్ మొత్తంలో 2 శాతం వరకు ఉండొచ్చు. డబ్బు, లోన్, ఫ్లిప్‌కార్ట్, సూపర్ క్యాష్, పర్సనల్ లోన్ పెళ్లిళ్లు, వైద్య ఖర్చులు, ఇంటి మరమ్మతులు లేదా విద్యా అవసరాల కోసం అత్యవసరంగా డబ్బు కావాలనుకునే వారికి ఫ్లిప్‌కార్ట్ రూ. 10 లక్షల లోన్ ఒక మంచి ఎంపిక. అయితే లోన్ తీసుకునే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర షరతులను జాగ్రత్తగా చదవాలి. సకాలంలో ఈఎంఐలు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరింత ఎక్కువ లోన్ పొందే అవకాశం ఉంటుంది.

## అంతుచిక్కని బంగారం ధరలు... రాత్రికి రాత్రే ఎందుకీ మార్పు?



బంగారం ధరల ట్రెండ్ అస్సలు అంతుచిక్కట్లేదు. కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి. పెరిగితే భారీగా పెరుగుతున్నాయి. తగ్గితే అంతే భారీగా తగ్గుతున్నాయి. దీంతో బంగారం ధర ఎటువైపు పయనిస్తుందో పసిగట్టలేకపోతున్నారు. వచ్చేవారమే అక్షయతృ ఎవ్వర్రా మీరు ఇంత చిల్లరగా ఉన్నారు..! కార్లతో కొట్టుకున్న స్నేహితుల అచ్చం భారీ బడ్జెట్ యాక్షన్ సినిమా క్లైమాక్స్‌ను తలపించేలా జరిగిన ఓ భయంకరమైన ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. 40ఏళ్ల వనవాసం తర్వాత ఇంటికి మావోయిస్టు అగ్రనేత.. అన్న అంటూ జనం ఆత్మీయ స్వాగతం 40 సంవత్సర తర్వాత స్వగ్రామానికి చేరుకున్న మాజీ మావోయిస్టు దేవ్ జీ(తిపిరి తిరుపతి)కిఘన స్వాగతం పలికారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు. ఒకప్పుడు కలిసే ఉన్న ఈ జిల్లా ఇప్పుడు జగిత్యాల జిల్లాగా విభజించబడింది. ఈ జిల్లాలోని కోరుట్లలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ఎవరా వ్యక్తి నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం.. గ్యాంగ్ రేప్ చేసి చివరికి ఆ అమ్మాయిని ఏం చేశారో తెలుసా.. వరంగల్ రాయపర్తి గిరిజన తండాలో 21 ఏళ్ల యువతి సామూహిక అత్యాచారం అనంతరం అనుమానాస్పద మృతి, కుటుంబం ఆత్మహత్య కాదని ఆరోపణలు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం భారీగా తగ్గనున్న గ్యాస్ సిలిండర్ ధర.. మోదీ ప్లాన్ అదిరింది.. ఏకంగా రూ. రూ. 317 ధమాల్.. ఎల్పీజీ, పీఎన్‌జీలపై పన్నులను తొలగించాలని కోరుతూ వాణిజ్య, పారిశ్రామిక మండలి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాసింది. పన్నును తొలగిస్తే గ్యాస్ ధరలు తగ్గి, సామాన్యులకు బిగ్ రిలీఫ్ ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. యుద్ధం ఆగింది.. సీజ్ ఫైర్ ముందు అసలేం జరిగింది ? బాబోయ్.. మాకొద్దు బంగారం అంటున్న మహిళలు.. రేటు పెరిగినందుకు కాదు.. అసలు కారణం ఇదే! ఎంత బంగారం ఉన్న మహిళలకు ఇంకా బంగారం కొనాలని ఉంటుంది. బంగారం కొనిస్తామని భర్తలు అంటున్న వద్దంటున్నారు. కారణం బంగారం రేటు పెరగడం కాదంట. ఎందుకు మహిళలు బంగారం వద్దంటున్నారో తెలుసుకుందాం. మరణించిన వారికి జీతాలు! కరీంనగర్ పోలీస్ శాఖలో రూ. 1.40 కోట్ల భారీ కుంభకోణం.. వెలుగులోకి షాకింగ్ నిజాలు! మరణించిన సహోద్యోగుల పేరుతో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్న వైనం వెలుగులోకి రావడంతో పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇవాళ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్న అప్‌డేట్స్,




# నిర్మాతగా సమంత

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత . తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా స్టార్ స్టేటస్ పొందిన హీరోహీరోయిన్లు తక్కువే అని చెప్పాలి. ఆ జాబితాలో ముందువరుసలో ఉంటుంది చెన్నై సోయగం సమంత (%ఝుఝుఖ్ర్ష్ఝు%). ఏ మాయ చేశావే సినిమాతో కుర్రకారులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సామ్.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఆయా భాషల్లో స్టార్ హీరోలతో నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న సామ్.. ఇప్పుడు ప్రొఫెషనల్‌గా మరో ముందడుగు వేసింది. ఇప్పటివరకు సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన సామ్ ఇక నుంచి తనలోని నిర్మాతను కూడా అందరికీ పరిచయం చేసేందుకు రెడీ అయింది. సామ్ పేరుతో హెూం ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించింది. ఇదే విషయాన్ని ప్రకటిస్తూ ఓ వీడియో షేర్ చేసింది. నా ప్రొడక్షన్ హౌస్‌ని ప్రకటించినందుకు సంతోషిస్తున్నా. సామాజిక అంశాలు, వాటి సంక్లిష్టత గురించి మాట్లాడే కథలను ఆహ్వానించే, వాటిని ప్రోత్సహించే ప్లాట్‌ఫాం ఇది. చిత్రనిర్మాతలు అర్థవంతమైన, ప్రామాణికమైన, విశ్వవ్యాప్తమైన కథలను చెప్పడానికి ఒక వేదిక. కొత్త తరం ఆలోచనలు, భావోద్వేగాలను ప్రతిబింబించే కంటెంట్‌ను అందించడమే ఉద్దేశం. నాకు ఇష్టమైన పాటల్లో ఒకదాని నుండి ప్రేరణ పొందిన.. బ్రౌన్ గర్ల్ ఇప్పుడు పోటీలో ఉంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది సామ్. సామ్ ప్రస్తుతం బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్‌తో కలిసి సిటడెల్ వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. మరోవైపు అమెరికన్ ఫిల్మ్ చెన్నై స్టోరీస్‌లో కూడా నటిస్తోంది.

# 90 కాస్ట్యూమ్స్‌లో

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'డెవిల్'. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రంలో కల్యాణ్‌రామ్ సీక్రెట్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. గూఢచారి పాత్రలో ఆయన నటించడం ఇదే తొలిసారి. ఈ సినిమాలో కల్యాణ్‌రామ్ 90 రకాల కాస్ట్యూమ్స్‌తో కనిపిస్తారని డిజైనర్ రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'ఈ స్క్రిప్ట్ వివరించగానే హీరో లుక్స్ డిఫరెంట్‌గా ఉండాలని అర్థమైంది. ఇందులో హీరో భారతీయుడు. అయినా బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఆయన పాత్రను ఎలివేట్ చేసేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాను. కొన్ని దుస్తుల్లో అచ్చమైన భారతీయత కనిపిస్తుంది' అని తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సౌందర్‌రాజన్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు: శ్రీకాంత్ విస్సా, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.



# వచ్చే నెలలో కొత్త హంగామా

ఆ రోజుల్లో ఎన్టీఆర్, కృష్ణ సినిమాలు నెలకు ఒకటి చొప్పున విడుదలయ్యేవి. ఆమాటకొస్తే నెలకు రెండుమూడు సినిమాలు విడుదలైన దాఖలాలు కూడా ఉన్నాయి. చిరంజీవి, బాలకృష్ణ కూడా ఏడాదికి నాలుగైదు సినిమాలు చేసేవాళ్లు. ఇప్పటి హీరోలు ఏడాదికి ఒక సినిమా చేయటమే గొప్ప. అయితే హీరో నానిని మాత్రం అందులో మినహాయించాలి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన నాని 'అష్టాచెమ్మా'తో హీరోగా మారి 15ఏళ్లు. ఈ పిరియడ్‌లో 30కి పైగా సినిమాల్లో హీరోగా చేసేశాడు. అంటే రమారమి ఏడాదికి రెండు సినిమాల చొప్పున చేశాడన్నమాట. ఈ విషయంలో నానిని ఎవరైనా అభినందించాల్సిందే. ఈ స్పీడ్‌ని నేటికీ నాని కొనసాగిస్తూనేవున్నాడు. ఉదాహరణకు నాని నటించిన 'హాయ్ నాన్న' ఈ మధ్యే విడుదలైంది. ఆ సినిమా వేడి చల్లారకముందే తను నటిస్తున్న 'సరిపోదా శనివారం' సినిమా కూడా విడుదలకు రెడీ అయ్యిందని సమాచారం. వచ్చే నెలలోనే ఈ సినిమాను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. నానితో 'అంటే సుందరానికి' లాంటి ఫీల్‌గుడ్ మూవీని తీసిన వివేక్ ఆత్రేయ దర్శకుడు కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బెజాయ్ సంగీత దర్శకుడు. ఏదేమైనా.. సినిమాలు వేగంగా చేస్తూ, ఎంతోమంది సినీ కార్మికులకు పని కల్పిస్తున్న నానీని నిజంగా మెచ్చుకోవాల్సిందే.






# సలార్ రన్‌టైం ఎంతో తెలుసా..?

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా సలార్ . యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా రానుండగా.. డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇటీవలే ట్రైలర్‌ను కూడా విడుదల చేయగా.. నెట్టింట వ్యూస్ పంట పండిస్తోంది. కాగా సలార్ రన్‌టైంకు సంబంధించిన వార్త ఇప్పుడు ఫిలింనగనర్ సర్కిల్ లో హల్ చల్ చేస్తోంది. సలార్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సలార్ కి సీబీఎఫ్‌సీ ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సలార్ రన్ టైం 2 గంటల 55 నిమిషాల 22 సెకన్లు. యాక్షన్ డ్రామా కావడం, లెంగ్తీ రన్ టైం ఉండటం.. సినిమాపై హైప్ మరింత క్రియేట్ చేస్తోంది. కేజీఎఫ్, కాంతార సినిమాలకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించిన రవి బస్రూర్ ఈ సినిమాకు పనిచేస్తుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. సలార్‌లో మాలీవుడ్ సూపర్‌స్టార్ పృథ్విరాజ్ సుకుమారన్ వరదరాజ మన్నార్ ది కింగ్ పాత్రలో నటిస్తోంది. వరదరాజ మన్నార్ ది కింగ్ లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సలార్‌ను కేరళలో పృథ్విరాజ్ సుకుమారన్ హెూం బ్యానర్ పృథ్విరాజ్ ప్రొడక్షన్స్ హౌజ్ విడుదల చేయనుండగా.. నైజాంలో టాలీవుడ్ పాపులర్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సలార్‌ను విడుదల చేస్తుంది. అనిల్ తడని నార్తిండియాలో ఈ సినిమాను విడుదల చేయనుండగా.. ఓవర్సీస్‌లో సలార్‌ను విడుదల చేస్తుంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710